9th HAPPY ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9 సంవత్సరాల ప్రయాణం


సంపుటి : 1 సంచిక : 26 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 14 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME :1 ISSUE : 26 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGLE WED 14 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## నిద్ర మత్తులో బెజవాడ పోలీసులు

### శివారు ప్రాంతాల్లో యథేచ్ఛగా వలసలు, అక్రమ నిర్మాణాలు



**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్, విజయవాడ, ఆగస్టు 13 :** బెజవాడలో పోలీసుల నిఘా నిద్రపోతోంది. స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ వైఫల్యాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. శివారు ప్రాంతాల్లో యథేచ్ఛగా వలసలు, అక్రమ నిర్మాణాలు సాగుతున్నా మొద్దు నిద్ర నటిస్తున్నారు. గత కొన్నేళ్లుగా సాగుతున్న దందా క్రమంగా అంతర్గత భద్రతకు ముప్పుగా పరిణమిస్తోంది. ఉపాధి కోసం పొరుగుజిల్లాలు, రాష్ట్రాల నుంచి

వివరాలు 2లో..

## గ్యారంటీలపై నోరు మెదపరేం..!




**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్ నెల్లూరు, ఆగస్టు 13:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు ఎంత దూకుడుగా ఉండేవారో ఇప్పుడు సాధుజీవిగా మారారు. అసలు మాట్లాడటమే మానేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ప్రశ్నించలేకపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎవరికైనా బయట ఉండి చూస్తే అంతా బాగానే కనిపిస్తుంది. అలాగే లోపలికి వచ్చి చూస్తే కాని అసలు విషయం తెలియదంటారు. అదే పవన్ కల్యాణ్ విషయంలో నిజమయిందంటున్నారు. అధికారంలో లేనపుడు పదే పదే ప్రశ్నించిన పవన్ కల్యాణ్.. అధికారంలోకి రాగానే ఇప్పుడు అసలు విషయం అర్థమయినట్లుంది. అసలు పాలన ఎంత కష్టమో ఆయనకు బోధపడినట్లుంది. విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే తమ కూటమి వల్లే సాధ్యమవుతుందని ఎన్నికలకు ముందు పదే పదే పవన్ కల్యాణ్ చెప్పారు. తమ కూటమి ఇచ్చిన హామీలకు తాను భరోసా ఇస్తున్నానని, తాను దగ్గరుండి వాటిని అమలు చేయిస్తానని పదే పదే బహిరంగ సభల్లో చెప్పుకొచ్చారు జనసేనాని. సూపర్ సిక్స్ గాని, ఎన్నికలకు ముందు విడుదల చేసిన టీడీపీ, జనసేన మ్యానిఫేస్టోలో అంశాల విషయంలో కానీ ఆయన తనది గ్యారంటీ అని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతనే తన పని తాను చూసుకుంటానని, తనను నమ్మాలంటూ ఆయన ప్రజలను పలు బహిరంగ సభల్లో కోరడం కూడా వినిపించింది. కనిపించింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత తత్వం బోధపడినట్లుంది. అధికారంలో ఉండి మనమేం చేయలేమన్న భావనకు పవన్ కల్యాణ్ వచ్చినట్లు కనపడుతుంది. ఆయన డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల బాధ్యతలను పవన్ కల్యాణ్ చేపట్టారు. ఆయన ఆ శాఖలను అధ్యయనం చేస్తున్నారు. లోతుగా అన్ని విషయాలను పరిశీలిస్తున్నారు. అంత వరకూ ఓకే. ఆయన శాఖకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజల నుంచి ప్రశంసలు కూడా పొందారు. ప్రధానంగా పంచాయతీలకు నిధులు కేటాయించి ఆయన సర్పంచ్ ల నుంచి మంచి మార్కులు కొట్టేశారు. ఇంకానీ పవన్ కల్యాణ్ ను నమ్మి యువత, కాపు సామాజికవర్గంతో పాటు ఆయన అభిమానులందరూ కూటమికి ఓటు వేశారు. ముఖ్యంగా మహిళలు కూడా పవన్ కల్యాణ్ వైపు మొన్నటి ఎన్నికల్లో మొగ్గు చూపారు. అయితే వీళ్లందరికీ ఇచ్చిన హామీల అమలుకు మాత్రం పవన్ కల్యాణ్ ఏమాత్రం దృష్టిపెట్టడం లేదు. కనీసం ప్రశ్నించడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిని ప్రశ్నించలేక పోవచ్చు. కనీసం పవన్ కల్యాణ్ జోక్యం చేసుకుని ఇచ్చిన హామీల అమలు ఏ తేదీ నుంచి చేస్తారో అని చెప్పగలిగితే పవన్ కల్యాణ్ పై నమ్మకం ఉంటుంది. ఇంకా గౌరవం పెరుగుతుంది. కానీ పవన్ కల్యాణ్ అది వదిలేసి ఇప్పటికీ టీడీపీ నిర్ణయాలను ప్రశంసిస్తూ, ఓటమి పాలయిన వైసీపీని విమర్శిస్తుంటే ఆయన కూడా రాజకీయ నాయకుడు కాక.. నయా లీడర్ ఎలా అవుతాడని సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి. మరి దీనికి పవన్ ఒక్కరే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.



## పలావు లేదు, బిర్యానీ లేదు... చంద్రబాబు మోసం ప్రజలకు అర్థమవుతోంది

- హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడన్న జగన్
- గతంలో తాము ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయడంలేదని ఆరోపణ
- చంద్రబాబు మోసాన్ని చూస్తున్న ప్రజల్లో ఆగ్రహం రగులుకుంటోందని వ్యాఖ్యలు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడని వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శించారు. చంద్రబాబు బిర్యానీ పెడతానని చెప్పి మోసం చేస్తు న్నాడని జనం మాట్లాడుకుం టున్నాం ని, జగన్ అధికారంలో ఉన్నప్పు డు పలావు పెట్టి బాగానే చూసుకు న్నాడని కూడా అనుకుంటున్నారని వివరించా రు. కానీ ఇప్పుడు పలావు లేదు, బిర్యానీ లేదు... ప్రజలకు

వివరాలు 11లో..

## ఇక అమరావతి పరుగులే



**నాగేశ్వర రావు (నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు**

అమరావతి రాజధాని నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. అమరావతి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచి అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన నాటికి అమరావతికి కొత్త కళ వచ్చింది. ప్రాథమికంగా జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయి. ప్రధాన రహదారులలో విద్యుత్ లైట్లు వెలిగి కొత్త కళ సంతరించుకుంది. అదే సమయంలో సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

## వినూత్న వేదికతో పరిటాల



**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్, అనంతపు రం, ఆగస్టు 13:** మాజీ మంత్రి పరిటాల సునీత ప్రజాసమస్యల పరి ష్కారం కోసం వినూత్నంగా ముందు కెళ్తున్నారు. ప్రతి రోజు సమస్యలు చెప్పుకునేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు వెంకటాపురం లేదా అనంతపురం తరలివస్తున్నారు. ఇది ప్రజలకు ఒకింత భారంగా మారింది. అందుకే ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని పరిటాల సునీత భావించారు. ఇందులో భాగంగా తొలిరోజు చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరితో నేరుగా

వివరాలు 2లో..

## వైసీపికి కాపు నేతలు బై..బై...



**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్ కాకినాడ, ఆగస్టు 13:** సీపీ పై కాపుల్లో వ్యతిరేకతను గమనించి నేతలు ముందుగానే తప్పుకుంటున్నారు. ఇప్పటికే పార్టీని వీడిన నేతలందరూ దాదాపుగా అందరూ కాపులే కావడంతో పార్టీలో ఈ రకమైన చర్చ జరుగుతుంది. తమ రాజకీయ భవిష్యత్ కోసం మాత్రమే కాకుండా సొంత సామాజికవర్గంలో పట్టును, పరువును నిలుపుకునేందుకు కాపు సామాజికవర్గం లీడర్లు జగన్ కు చేయి ఇస్తున్నారు. రానున్న కాలంలో కాపు సామాజికవర్గం వైసీపీ వైపు ఉండే అవకాశం లేదని భావించి అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కోస్తాంధ్రలో ఉన్న వైసీపీ కాపు సమాజికవర్గం నేతలు జగన్ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కాపు సామాజికవర్గం నేత. అయితే ఆయన వైఎస్ రాజశేఖర్ రెడ్డికి

వివరాలు 2లో..

## ఇంకా దొరకని... 131 మంది...



**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ ఆగస్టు 13:** కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో జులై 30న కొండ చరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన యావత్ దేశాన్ని కలచి వేసింది. ఈ విపత్తులో దాదాపు నాలుగు గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. ఘటన సంభవించి రెండు వారాలు కావొస్తున్నా ఆ విలయం ఇంకా కళ్లముందు కదలాడుతూనే ఉంది. ఈ విపత్తులో వందలాది మంది గల్లంతయ్యారు. ఇంకా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆప్తులను కోల్పోయిన బాధితులు ఎంతోమంది ఉన్నారు. ఈ విషాదాన్ని గుర్తుచేసుకుంటేనే ఇంకొంతమంది కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి.

వివరాలు 2లో..

## దువ్వాడ ఫ్యామిలీలో రచ్చకు ఫుల్ స్టాప్ పడుతుందా?



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, ఆగస్టు 13:** వారం రోజులుగా నడుస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ ఫ్యామిలీలో రచ్చకు ఫుల్ స్టాప్ పడుతుందా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఫైనల్‌గా ఎమ్మెల్సీ దువ్వాడ కుటుంబ సభ్యుల చర్చలు ముగిసాయి. రెండు గంటల పాటు చర్చించిన దువ్వాడ బంధువులు.. 5 డిమాండ్లను దువ్వాడ సోదరుడితో చెప్పారు వాణి బంధువులు. ఆస్తుల పంపకం, విడాకులపై సుదీర్ఘంగా

వివరాలు 11లో..

## రాజ్యసభలో బీజేపీకి మెజార్టీ....



**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ ఆగస్టు 13:** ఎన్డీఏ కూటమి రాజ్యసభలో పూర్తి మెజార్టీ సాధించనుంది. కీలక బిల్లులను ఆమోదింపజేసుకోవడం కోసం ఎగువసభలో మెజారిటీ ఉండటం కీలకం.

వివరాలు 11లో..



## మండలికి కీలక పదవి...

**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్, విజయవాడ, ఆగస్టు 13:** మండలి బుద్ధ ప్రసాద్ అంటే పరిచయం అక్కరలేని పేరు. కులాలు, మతాలకు అతీతంగా ఆయనను అందరూ అభిమానిస్తారు. మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబం అంటే అదొక గౌరవం. అదొకరకమైన ఆప్యాయత. వివాదాల జోలికి పోరు. అవినీతి మచ్చ తనకు అంటనివ్వరు. మృదుస్వభావి. ఇలా చెప్పుకుంటూ పోతే మండలి బుద్ధ ప్రసాద్ ఎన్నో క్వాలిఫికేషన్లు ఉన్నాయి. ఆయనను వేలెత్తి ప్రత్యర్థులు కూడా

వివరాలు 2లో..

## జోగి రమేష్ నివాసంలో ఏసీబీ తనిఖీలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ మైలవరం, ఆగస్టు 13:** మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో ఏసీబీ సోదాలు కలకలం రేపాయి. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ నివాసంలో 15 మంది అధికారులతో సోదాలు జరిగాయి. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంపై తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. అంబాపురంలోని అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంపైనే తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. సీఐడీ జప్తులో ఉన్న అగ్రిగోల్డ్ భూములు కోనుగోలు చేసి విక్రయించినట్లు గుర్తించారు. ఉదయం 5 గంటల నుంచి జోగి రమేష్ ఇంట్లో తనిఖీలుజరుగుతున్నాయి. జోగి రమేష్ కూడా ఇక్కడే ఉండటంతో, జోగి రమేష్ ను అరెస్టు చేసే అవకాశం ఉందంటూ సమాచారం. విషయం తెలియగానే వైకాపా నేతలు ఒక్కొక్కరిగా జోగి రమేష్ ఇంటి వద్ద చేరుకుంటున్నారు. ఈ నేపధ్యంలో పోలీసులు భారీగా మోహరించారు



## సంపాదకీయం

# కొత్త మద్యం పాలసీ...

ఏపీలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళం పాడాలనే నిర్ణయానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చినట్టు కనిపిస్తోంది. ప్రైవేట్ దుకాణాలనను అక్టోబర్ నుంచి వచ్చే కొత్త మద్యం పాలసీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతోంది.ఏపీలో గత ఐదేళ్లుగా రకరకాల బ్రాండ్లను ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించినా జనం మరో దారి లేక వాటినే కొనుగోలు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు రెట్లు ధరలు పెంచిన ప్రభుత్వం మద్యం తయారీదారుల్ని తన దారిలోకి తెచ్చుకోడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగించింది. ఈ క్రమంలో మద్యం మీద కళ్లు చెదిరే ఆదాయం కూడా ప్రభుత్వానికి వచ్చింది. మద్యం డిస్టిలరీలు, అమ్మకాలు, నగదు చెల్లింపులు మాత్రమే చేసినా ప్రభుత్వానికి ఏటా రూ.36వేల కోట్ల ఆదాయం వచ్చింది.2018-19 నాటికి ఈ ఆదాయం రూ.18వేల కోట్లు మాత్రమే ఉండేది. కేవలం ధరల ఆధారంగానే మద్యం అమ్మకాలు జరిగినా జనం జేబులు ఖాళీ చేసుకుంటూ నాసిరకం మద్యాన్ని విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసేవారు. 2019 నాటికి రూ.100లోపు ధర ఉన్న ఐఎంఎఫ్ఎల్ మద్యం ధర దాదాపు రెట్టింపు అయ్యింది. పాపులర్ బ్రాండ్లు మొత్తం కనుమరుగై పోయాయి.ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం మద్యం ధరల్ని గాడిన పెడుతుందని భావిస్తే మళ్లీ ప్రైవేట్ దుకాణాలను తెచ్చేందుకు ఉత్సాహం చూపడం పలు అనుమానాలకు తావిస్తోంది. మద్యం ధరల్ని గణనీయంగా తగ్గిస్తామనే ప్రకటన ప్రజలకు ఊరటనిచ్చినా ప్రైవేట్ దుకాణాలతో లాభం ఎవరికనే సందేహాలు లేకపోలేదుమద్యం తయారీ మొదలు విక్రయాల వరకు ప్రతి పైసాకు నాలుగైదు రెట్లు లాభాలు ఉండటాయి. దీంతో కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది.ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేశ పెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటులో అవి సక్సెస్ అయ్యాయి. వీలైనన్ని మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి.

ఐదేళ్ల క్రితం వైసీపీ సంపూర్ణ మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మద్యం ధరల్ని గణనీయంగా పెంచేసింది. 2019 ధరలకు రెండు రెట్లు ధరలు పెంచడంతో వినియోగదారులు ఇతర మార్గాలను అన్వేషించారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం రవాణా అయ్యేది. అక్రమ రవాణా నిరోధంతో పాటు నాటుసారా తయారీని అరికట్టడానికి సెబ్ పేరిట ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇవేమి ప్రభుత్వం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఫలితంగా మద్యం ధరల్ని కొంత తగ్గించారు. అయితే నాణ్యత విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది.2019కు ముందు మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో చాలా భాగం రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్లిపోయేది. మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టడం ద్వారా రాష్ట్రానికి మేలు జరిగింది. గతంలో మద్యం తయారీ దారులు, విక్రయదారులు, లీజుదారులు, రాజకీయ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం దుకాణాలను తమ గుప్పెట్లో పెట్టుకునే వారు. 2019 నుంచి వీటికి అడ్డుకట్ట పడింది.వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో లాభనష్టాలు రెండూ ఉన్నాయి. ప్రభుత్వమే నేరుగా మద్యం విక్రయించే విధానం చాలా కాలం క్రితమే ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉంది. ఢిల్లీలో ఇటీవల లిక్కర్ పాలసీ స్కామ్ రాకముందు వరకు సమర్ధవంతంగా ప్రభుత్వ దుకాణాల వ్యవస్థ నడిచేది.దీని వల్ల కల్తీ మద్యం, నాసిరకం విక్రయాలకు అవకాశం ఉండేది కాదు.ఏపీలో కూడా ఈ తరహా దుకాణాలను ప్రవేశపెట్టిన మరో పద్ధతిలో అక్రమాలు జరిగాయి. పూర్తిగా నగదుతోనే మద్యం విక్రయించడం, కొన్ని బ్రాండ్లను మాత్రమే అనుమతించడం ద్వారా కావాల్సిన వారికి మాత్రమే మద్యం అమ్ముకునే అవకాశం కల్పించారు.కొత్త మద్యం పాలసీ రూపకల్పన నేపథ్యంలో లిక్కర్ సిండికేట్ల ఒత్తిళ్లకు తలొగ్గితే చంద్రబాబు ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోవడానికి కారణమయ్యారనే నిందను మోయాల్సి రావచ్చు.సాధారణంగా ఏ ఆహార ఉత్పత్తినైనా తయారీదారుడే స్వయంగా విక్రయించుకునే అవకాశం ఉంటుంది. కేవలం మద్యం తయారీకి మాత్రమే వారికి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. విక్రయాలను మాత్రమే ప్రభుత్వమే నిర్వహిస్తుంది. డిస్టిలరీలు తయారు చేసిన మద్యాన్ని బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా దుకాణాలకు సరఫరా చేసేవారు. ఉత్పాదక వ్యయం కంటే 100 నుంచి 200శాతం అదనంగా పన్నులు వేసి బ్రాండ్లను బట్టి నాణ్యత ఆధారంగా మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. ఇందులో గరిష్టంగా 8శాతం వరకు దుకాణాలకు కమిషన్‌గా వెళ్లేది. గతంలో 2019 వరకు వేలం పాట ద్వారా నిర్దిష్ట కాలపరిమితికి దుకాణాలను కేటాయించే వారు.గత ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. 2018-19లో దాదాపు రూ.16-18వేల కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం ఐదేళ్లలో రూ.36వేల కోట్లకు చేరింది. ఇందులో ఉత్పాదక వ్యయం, కమిషన్లు పోగా ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరింది. అయితే డిస్టిలరీను గత ప్రభుత్వంలో పెద్దలు చేజిక్కించుకుని భారీగా లాభపడ్డారనే విమర్శలు ఉన్నాయి. మద్యం వ్యాపారాల్లో సుదీర్ఘ కాలంగా ఉన్న రాజకీయ నాయకులు కూడా ఒత్తిళ్లను తట్టుకోలేక వ్యాపారాల నుంచి పక్కకు తప్పుకున్నారని ప్రచారం జరిగింది.

2019 వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్ల స్థానంలో రకరకాల కొత్త ఉత్పత్తులు అమ్మకాలకు వచ్చాయి. జనం తాము కోరుకున్న మద్యాన్ని కాకుండా ప్రభుత్వం విక్రయించిన దానిని మాత్రమే కొనే పరిస్థితి కల్పించారు. వైసీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణమైంది. మద్యం ధరలు భారీగా పెరగడం, నాసిరకం బ్రాండ్లను విక్రయించడంతో ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది.సాధారణంగా ఏ ఉత్పత్తినైనా ఎంత ధరకు విక్రయించాలనేది తయారీదారుడే నిర్ణయిస్తాడు. మద్యం మాత్రం ఏ బ్రాండ్ ఎంతకు అమ్మాలనేది ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ నిర్ణయిస్తుంది. దీని చట్టబద్ధతపై కూడా సందేహాలున్నాయి. మద్యం నాణ్యతను, రసాయినిక ప్రమాణాలను నిర్ణయించే అధికారం మాత్రమే ప్రభుత్వ కమిటీలకు ఉండగా ధరలను కూడా వారే నిర్ణయించే పరిస్థితి చాలా కాలంగా ఉంది. మద్యం ఆదాయం ప్రభుత్వానికి వస్తుండటంతో దీనిని ప్రశ్నించిన వారు కూడా లేరు.మద్యం విక్రయాలను గతంలో మాదిరి దుకాణాలకు అప్పగిస్తే దాంట్లో భారీగా అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. మద్యం దుకాణాలు-రాజకీయ నాయకులు- డిస్టిలరీలు కుమ్మక్కవుతాయి. దుకాణాలకు మద్యం విక్రయాలతో వచ్చే 8శాతం కమిషన్‌లోనే షాపుల అద్దెలు, సిబ్బంది జీతాలు, ఎక్సైజ్ సిబ్బందికి మామూళ్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఏ మాత్రం లాభదాయకం కాకపోయినా మద్యం సిండికేట్లు దుకాణాలు కావాలని ఒత్తిళ్లు పెంచడం వెనుక పెద్ద దందా ఉంటుంది.డిస్టిలరీలు బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సరఫరా చేసే మద్యంతో పాటు నేరుగా దుకాణాలకు సరఫరా చేస్తుంటాయి. మద్యాన్ని 20-30శాతం కల్తీ చేయడం ద్వారా లాభాలను పెంచుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాంతాల వారీగా మద్యం దుకాణాలను దక్కించుకునే వారు బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు పెంచుకుంటారు. ఇదంతా ఓ దోపిడీ చైన్‌గా మారుతుంది.మద్యం రిటైల్ వ్యాపారంలో ప్రభుత్వం ఉండటం వల్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. అదే సమయంలో అన్ని బ్రాండ్లను అందుబాటులో ఉంచితే ఏ బ్రాండ్‌ను కొనుగోలు చేయాలనే విచక్షణ వినియోగదారుడికి లభిస్తుంది. ఫలితంగా నాణ్యత విషయంలో కూడా కంపెనీలు రాజీపడకుండా ఉంటాయి. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా కొన్ని బ్రాండ్ల లభ్యతే అధికంగా ఉంటుంది. బ్రాండ్లను ఎంచుకునే స్వేచ్ఛ వినియోగదారుడికి ఉండదు. గతంలో పాపులర్ బ్రాండ్ల విక్రయాలు ఎక్కువగా జరిగేవి. ప్రభుత్వ మద్యం దుకాణాలతో ఈ సమస్య పరిష్కారం కాకపోగా దుకాణాల ముందు క్యూలైన్లలో పడిగాపులు పడే పరిస్థితి కల్పించారు.ప్రభుత్వానికి మద్యం నాణ్యతను నిర్ధారించడం, నాణ్యతా ప్రమాణాలను పాటించేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత మాత్రమే ఉంటుంది. అయా డిస్టిలరీలు ఇచ్చే ఇథనాల్ ఫార్ములా ఆధారంగా వాటికి అనుమతులు, ధరలను నిర్ణయిస్తుంటాయి. గత కొన్నేళ్లుగా కమిటీల పేరుతో లిక్కర్ డిస్టిలరీలను లొంగదీసుకోవడంపైనే ప్రభుత్వాలు దృష్టి సారించాయి.మద్యం తయారీ, నాణ్యత, కొత్త బ్రాండ్లకు అనుమతించే విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లు పనిచేస్తున్నాయి. దీంతో డిస్టిలరీలు ప్రభుత్వ పెద్దలు పెట్టే కండిషన్లకు తలొగ్గుతున్నారు. అన్ని బ్రాండ్లను అనుమతించి, కోరుకున్న బ్రాండ్ ఎంచుకునే స్వేచ్ఛ మద్యం సేవించే వారికి ఇస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయనే వాదన ఉంది.లిక్కర్ మార్ట్‌ల సంఖ్యను పెంచడం ద్వారా ప్రభుత్వ వ్యాపారాన్ని పెంచుకోవచ్చనే సూచనలు ఉన్నాయి.ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల నిర్వహణ విధుల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో అదనంగా ఉన్న సిబ్బందిని వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న సిబ్బంది గతంలో మద్యం దుకాణాల్లో పనిచేసిన వారు కావడంతో ఐదేళ్లలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.

నాగేశ్వర రావు(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు

# ఇక అమరావతి పరుగులే

- మొదటి పేజీ తరువాయి

విన్నపం మేరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలు కేటాయించింది. అయితే ఇది రుణమా? గ్రాంటా? అన్న విషయంలో కొంత వివాదం నెలకొంది. అయితే ప్రపంచ బ్యాంకు నిధులను తామే సర్దుబాటు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. దీనికి తామే గ్యారెంటీ అని కూడా స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు పావులు కాదపడం ప్రారంభించారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందాన్ని అమరావతికి రప్పించారు. వారి ముందు కీలక ప్రతిపాదనలు పెట్టారు. సిఆర్డిఏ బృందం రూపొందించిన ఒక ప్రత్యేక ప్రణాళికను, వ్యూహాన్ని ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల ఎదుట పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రపంచ బ్యాంకు బృందం అమరావతిలో విస్తృతంగా పర్యటిస్తోంది. రాజధాని పరిధిలో కట్టడాలు, ఇతర నిర్మాణాలు, ప్రస్తుత స్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. ఈ సందర్భంగా అమరావతికి కావాల్సిన రుణంపై కూడా చర్చలు కొనసాగించినట్లు తెలుస్తోందిఅమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దాదాపు 33 వేల ఎకరాలను రైతుల నుంచి సమీకరించగా.. మరో 21 వేల ఎకరాలు ప్రభుత్వ భూమిని కలుపుకొని.. 54 వేల ఎకరాల్లో అమరావతిని ప్రపంచానికే తలమానికంగా కట్టాలన్నది ప్లాన్. అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని నిర్వీర్యం అయ్యింది. దానిని యధాస్థితికి తెచ్చి పనులు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోందిబెంగళూరు తో పాటు హైదరాబాద్ ఐఐటి నిపుణులు ఇటీవల అమరావతి నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఇంకోవైపు అమరావతిలోని 54 వేల ఎకరాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులకు గాను 36 వేల కోట్లతో టెండర్లు పూర్తయ్యాయి. పనులు కూడా ప్రారంభమయ్యాయి. 45 రోజుల్లో అమరావతిని యధాస్థానానికి తీసుకొచ్చేందుకు లక్ష్యంగా ఈ పనులు జరుగుతున్నాయి. ఇంతలో ప్రపంచ బ్యాంకు నుంచి కేంద్రం సర్దుబాటు చేసిన 15 వేల కోట్లతో పాటు కొంత మొత్తం రుణం పొందాలని చంద్రబాబు సర్కార్ భావిస్తోంది.2050 నాటికి అమరావతి రాజధాని రూపును అంచనా వేసుకుని.. అవసరాలకు తగ్గట్టు నిర్మాణాలు చేపట్టాలని సిఆర్డిఏ భావిస్తోంది. అందుకు అవసరమైన కీలక ప్రాజెక్టులను ప్రపంచ బ్యాంకు ఎదుట పెట్టింది. వాటికి సాయం చేయాలని అడిగింది.

ముఖ్యంగా రోడ్లు, యుటిలిటీ కారిడార్లు, సీవరేజ్, విలేజ్ రోడ్లు, కనెక్టివిటీ, ట్రంక్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్, వరద ముంపు నివారణ కాలువల మెరుగుదల.. వంటి వాటికి నిధులు ఇవ్వాలని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులను కోరారు. కనీసం 40 వేలకోట్ల అవసరం ఉందని అంచనా వేస్తూ ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల ఎదుట ప్రతిపాదనలు ఉంచారు సిఆర్డిఏ అధికారులు. దీనికి ప్రపంచ బ్యాంకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# నిద్ర మత్తులో బెజవాడ పోలీసులు

- మొదటి పేజీ తరువాయి

పట్టణ ప్రాంతాలకు వలసలు జరగడం సాధారణమే అయినా విజయవాడలో మాత్రం అసహజమైన స్థాయిలో వలసలు కొన్నేళ్లుగా పెరిగాయి. వీటిని నియంత్రించడం, వలసదారులపై నిఘా పెట్టడంలో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.అక్రమ వలసదారులకు షెల్టర్‌జోన్లుగా విజయవాడ పాతబస్తీ పరిసర ప్రాంతాలతో పాటు ఆటోనగర్, సనత్‌నగర్, కృష్ణలంక ప్రాంతాలు ఉన్నాయి. విజయవాడ పాతబస్తీలో?న వించిపేట, రాజరాజేశ్వరిపేట, పంజాసెంటర్, మహంతిపురం, ఆటోనగర్, కృష్ణలంక, రాణిగారి తోట ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వలసదారులు మకాం వేశారు. యూపీ, బీహార్, బెంగాల్, ఝార్ఖండ్ రా?ష్ట్రాల నుంచి వేల సంఖ్యలో వలస దారులు విజయవాడలో స్థిరపడ్డారు.స్థానికేతరులపై నిఘా ఉండని ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని వలసలు పెరిగాయి. విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో గత పదేళ్లలో మొత్తం ఓటర్లలో రెండు శాతం స్థానికేతరులు జత చేరారు. ఓ పద్ధతి ప్రకారం వలసల్ని స్థానిక నాయకులు ప్రోత్సహించారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.తోపుడు బళ్లపై వ్యాపారాలు, కాన్పూర్ దుప్పట్లు, చెప్పులు, పానీపూరీ బళ్లు, పింగణి వస్తువులు, నిర్మాణ కూలీలు, బ్యాగుల తయారీదారులు, పిఓపి సీలింగ్ వర్కర్లుగా గత కొన్నేళ్లుగా ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి భారీగా వలసలు పెరిగాయి. స్థానికుల కంటే ఎక్కువ అద్దె చెల్లించడానికి సిద్ధపడటంతో వారికి ఎలాంటి ధృవీకరణలు లేకుండా ఇళ్లు అద్దెకు ఇవ్వడం గత పదేళ్లలో బాగా పెరిగింది. ఉపాధి కోసం వచ్చిన వారిలో చాలామంది క్రమంగా ఇక్కడే ఇళ్లను కొనుగోలు చేసి స్థిరపడటం పెరిగిపోయింది. విజయవాడ పాతబస్తీ ప్రాంతంలో ఈ తరహా విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి.ఇక ఇళ్లను కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్న వారికి అక్రమ నిర్మాణాలకు స్థానిక నాయకులు సహకరిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు, రైల్వే స్థలాల్లో అక్రమ నిర్మాణాలను ద్వితీయ శ్రేణి నాయకత్వం సహకరిస్తోంది. గత ఐదేళ్లలో ఇలా వేలాదిమందితో అక్రమ నిర్మణాలను ఓ పార్టీ నాయకులు ప్రోత్సహించారు. స్థానిక రాజకీయ నాయకుల ప్రమేయంతోనే ఇలా వలసలు బాగా పెరిగాయి. యూపీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ వంటి నగరాలపై ఈ వలసలు పెరిగాయి. స్థానికంగా ఉన్న ప్రశాంత వాతావరణం వారికి అనువుగా చేసుకుంటున్నారు. పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో నెలకొన్న అస్థిర వాతావరణం నేపథ్యంలో సురక్షిత ప్రాంతాల్లో స్థిరపడేందుకు అక్రమ వలసలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.బ్యాగుల తయారీ, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పనులు, పానీపూరీ బళ్లు, ఐస్ క్రీమ్‌ల తయారీ, చిన్నా చితక వ్యాపారాలతో నగరంలో తిష్ట వేస్తున్నారు. ఇలా వచ్చే వారిలో బెంగాల్ మీదుగా బంగ్లాదేశ్ నుంచి వచ్చే వారు కూడా పెద్ద సంఖ్యలోనే ఉంటున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొందరు నేతలు ఈ తరహా వలసల్ని ప్రోత్సహించారు. తమ వర్గం ఓట్లను పెంచుకోడానికి ఇలాంటి అక్రమాలకు అండగా నిలిచారు. గత ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికయ్యేందుకు కొందరు నేతలు ఇలాంటి అనైతిక పద్ధతులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయిఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిపై కనీస నిఘా లేకుండానే ఇళ్లను అద్దెకివ్వడంతోనే ఈ సమస్య మొదలవుతోంది. స్థానికంగా ఉండే గల్లీ స్థాయి నాయకులకు ఎంతో కొంత ముట్ట చెబితే బెజవాడలో అద్దె ఇళ్లు లభించడం పెద్ద సమస్య కాదని, ఇక్కడ చేరిన

వారు అయా ప్రాంతాలకు సమాచారం ఇస్తున్నారు.ఇలా వచ్చే వారికి కనీస వివరాలు సేకరించకుండానే యజమానులు ఇళ్లను అద్దెకిస్తున్నారు. ఇలా వచ్చిన వారికి అనతి కాలంలోనే స్థానికంగా ఓటరు కార్డులు, వాటి ఆధారంగా గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డుల్ని పొందుతున్నారు. గత ఐదేళ్లలో ఇలాంటి అక్రమాలకు వాలంటీర్లు పూర్తి సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. వలస వచ్చిన వారిని ఓటర్ల జాబితాల్లో చేర్పించడంలో వారు కీలక పాత్ర పోషించారు.అక్రమ వలసదారులపై కార్డన్ సెర్చ్‌లు, వారిని గుర్తించే యంత్రాంగం లేనేలేదు. స్థానికులు ఎవరు, స్థానికేతరులు ఎవరనే దానిపై ఎలాంటి గణాంకాలు ప్రభుత్వ యంత్రాంగం వద్ద లేవు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చే వారితో పాటు బంగ్లాదేశ్ నుంచి సరిహద్దులు దాటి వచ్చే వారు కూడా వలసదారుల్లో ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికేతరుల ప్రాబల్యంపై ప్రజల్లో నెలకొన్న భయాందోళనలే గత ఎన్నికల ఫలితాలకు కారణం అయ్యాయనే వాదనలు కూడా ఉన్నాయి. పోలీసులు మొద్దు నిద్ర వీడి స్థానికేతరులపై పక్కా సమాచారాన్ని క్రోడీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# ఇంకా దొరకని... 131 మంది...

- మొదటి పేజీ తరువాయి

ఈ ఘటన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా స్పందించి సహాయ చర్యలు చేపట్టాయి. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కీలక ప్రకటన చేశారు. వాయనాడ్‌లో వినాశకరమైన ఘటన తర్వాత ఇప్పుడు చలియార్ నది, దాని ఒడ్డు, చుట్టుపక్కల అటవీ ప్రాంతాలలో భారీ సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించనున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, పోలీసు, అగ్నిమాపక దళం, అటవీ శాఖ అధికారులతో సహా 190 మంది సభ్యుల బృందం ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు ఎడిజిపి ఎంఆర్ అజిత్ కుమార్ తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు 200లకు పైగా మృతదేహాలను గుర్తించగా.. 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు పేర్కొన్నారు. రెండు వారాలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ దొరకని వారి జాడ కోసం చలియార్ నది, పరిసర అటవీ ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. ఎగువ ప్రాంతం మొత్తం పూర్తి అయిందని, ప్రస్తుతం దిగువన తమ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రస్తుం నీటిమట్టం తగ్గడంతో మృతదేహాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. సోమవారం చేపట్టిన గాలింపులో పలు శరీర భాగాలు లభ్యమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.30న సంభవించిన కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు రాష్ట్ర అధికారులు తెలిపారు. 200మంది మృతదేహాలను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మృతదేహాలలో 51 మందిని గుర్తించలేదు. ఇంకా 130 మందికి పైగా గల్లంతయ్యారు. గత సోమవారం సెర్చ్ ఆపరేషన్‌లో కొన్ని మృతదేహాల భాగాలను అధికారులు కనుగొన్నారు. విపత్తు ప్రభావిత ప్రాంతంలో ఉదయం ప్రారంభమైన సెర్చ్ ఆపరేషన్ ఐదు ప్రాంతాలుగా విభజించబడింది. అయితే ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో కొంతసేపు నిలిచిపోయింది. అన్ని ప్రాంతాలను మళ్లీ ఇంచు ఇంచు స్కాన్ చేసే వరకు సెర్చింగ్ కొనసాగుతుంది. వాయనాడ్ జిల్లాలోని ముండక్కై, చురల్‌మల ప్రాంతాలను

కొండచరియలు దాదాపు పూర్తిగా నాశనం చేశాయి. సవాళ్లతో కూడిన భూభాగంలో బృందాలు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయి. బాధిత కుటుంబాలకు వారి ఆప్తుల కడసారి చూపునైనా దక్కించేందుకు రెస్క్యూ బృందాల కృషి చేస్తున్నాయి. ఈ భారీ సెర్చ్ ఆపరేషన్‌లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు నిశ్చయించుకున్నారు. ఇంకా ఎవరైనా ప్రాణాలతో ఉన్నారా లేదా ప్రభావిత ప్రాంతాల్లో గల్లంతైన వారి మృతదేహాలను వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు క్లిష్ట పరిస్థితులతో కూడా పోరాడుతూనే ఉన్నాయి.

# వినూత్న వేదికతో పరిటాల

- మొదటి పేజీ తరువాయి

సునీత మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఓపికగా వారి సమస్యలు విన్నారు. ఇందులో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసీపీ నాయకులు దౌర్జన్యంతో ఆక్రమించారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి తాము సాగులో ఉన్నప్పటికీ.. ఆన్ లైన్ లో నుంచి తొలగించి వైసీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఎమ్మెల్యే ముందు వాపోయారు. తమ భూములు తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. పింఛన్లు పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వడంలేదని కొందరు.. గతంలో వచ్చే పింఛన్లను తొలగించారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రేషన్ కార్డుల విషయంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయి. వీటిపై కనీసం ఇప్పుడైనా తమకు న్యాయం చేయాలని పలువురు వినతులు అందజేశారు. చెన్నేకొత్తపల్లి గ్రామంలో పశువుల సంత ఏర్పాటు చేయాలని.. బీసీ కాలనీలో ఆలయ నిర్మాణం, స్థానిక ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, వైద్యులను నియమించాలని ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించారు. తాగునీటి సమస్య, నూతన గృహాలు మంజూరు తదితర సమస్యలు ఎక్కువగా కనిపించాయి. వీటిలో కొన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిచ్చారు. మరికొన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. బడ్జెట్ కు సంబంధించిన అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు చేపడుతామని సునీత అన్నారు. ఇక నుంచి ప్రతి మండలంలోనూ గ్రీవెన్స్ నిర్వహిస్తామని.. ప్రజలు వారి మండలానికి వచ్చినప్పుడు సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. కనగానపల్లిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నారు.

# వైసీపికి కాపు నేతలు బై..బై...

- మొదటి పేజీ తరువాయి

వీరాభిమాని. అయితే ఆయన రాజకీయ ప్రయాణం బీజేపీతో ప్రారంభమయింది. అయినా పెండెం దొరబాబు 2004 ఎన్నికల్లో బీజీపీ నుంచి పోటీ చేశారు. గెలుపొందారు. వై?ఎస్ పైఅభిమానంతో కాంగ్రెస్ లో చేరారు. వైఎస్ మరణం తర్వాత ఆయన వైసీపీలో చేరారు. దీంతో పెండెం దొరబాబుకు వైఎస్ జగన్ 2019 ఎన్నికల్లో పిఠాపురం టిక్కెట్ ను ఇచ్చారు. దీంతో వైసీపీ నుంచి ఆయన విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనకు టిక్కెట్ వైసీపీ నుంచి లభించలేదు. దీంతో ఆయన వైసీపీ అభ్యర్థి వంగా గీతకు అసంతృప్తితోనే సపోర్టు చేశారు. వైసీపీ ఓటమి తర్వాత ఆయన జనసేనలోకి చేరేందుకు సిద్ధమవుతున్నారు ఇక పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆళ్ల నాని కూడా కాపు నేతే. ఆయన వైఎస్ జగన్ కు నమ్మిన బంటు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పుడు మంత్రి పదవిని చేట్టారు. ఆయన ఏలూరు నుంచి ఓటమి పాలయినా వైసీపీ తరుపు ఎమ్మెల్సీగా జగన్ చేశారు. అయితే ఆయన ఏపార్టీలో చేరకుండా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. గుంటూరు జిల్లాకు చెంది. కిలారి రోశయ్య కూడా పార్టని వదిలి పెట్టారు. ఆయన కూడా కాపు సామాజికవర్గం నేతే. ఆయన 2019 ఎన్నికల్లో పొన్నూరు నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 ఎన్నికల్లో గుంటూరు పార్లమెంటుకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కిలారు రోశయ్య వైసీపీలో ఉన్న అన్ని పదవులకు రాజీనామా చేశారు. ఆయన కూడా త్వరలోనే జనసేనలో చేరుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. కాపు సామాజికవర్గం నేతలే కావడంతో మిగిలిన కాపులు కూడా వైసీపీ నుంచి వెళ్లిపోతారన్న ప్రచారం జరుగుతుంది.పవన్ కల్యాణ్ కాపులకు బ్రాండ్ అంబాసిడర్ గా మారడంతో ఇక వైసీపీలో ఉండి

చేసేదేమీ లేదని నేతలు డిసైడ్ అయినట్లున్నారు. జనసేనలో ఉండి తమకు ఫ్యూచర్ ఉంటుందని వారు నమ్ముతున్నారు. ముద్రగడ పద్మనాభం వంటి వారి మాట కూడా చెల్లుబాటు కాకపోవడం, ఇక పవన్ కల్యాణ్ కాపులకు నేతగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వీరి బాటలోనే మరికొందరు కాపు సామాజికవర్గం నేతలు కూడా వైసీపీని వీడి జనసేనలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వీరందరినీ జనసేన నేత పవన్ కల్యాణ్ పార్టీలో చేర్చుకుంటారా? లేదా? అన్నది మాత్రం తేలలేదు.

# మండలికి కీలక పదవి...

- మొదటి పేజీ తరువాయి

ఎత్తి చూపలేరు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఆయనకు చేతకావు. కొన్ని దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న మండలి బుద్ధ ప్రసాద్ ఇప్పుడు సాధారణ ఎమ్మెల్యేగానే కొనసాగుతుండటంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.మండలి బుద్ధ ప్రసాద్ తండ్రి మండలి వెంకట కృష్ణారావు 1972లో అవనిగడ్డ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1978 ఎన్నికల్లోనూ ఆయన గెలిచారు. 1983 ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా పనిచేశారు. తెలుగు భాషకోసం ఆయన పరతపించేవారు. అలాంటి నేత కు జన్మించిన మండలి బుద్ధప్రసాద్ కూడా తెలుగు భాష కోసం నిరంతరం శ్రమిస్తారు. ఎక్కడ తెలుగు మహాసభలు జరిగినా అక్కడ హాజరై తన కున్న అభిప్రాయాలను చెబుతారు. తెలుగు భాషపై మమకారాన్ని తండ్రి నుంచి అందిపుచ్చుకున్న ఆయన రాజకీయ వారసత్వాన్ని కూడా అదే స్థాయిలో అందుకున్నారు. ఇంకా అభ్యర్థిని ప్రకటించని టీడీపీ వైఎస్సార్ మంత్రివర్గంలో... 1999లో మండలి బుద్ధ ప్రసాద్ అవనిగడ్డ నుంచి శాసనసభ్యుడిగా గెలిచారు. కాంగ్రెస్ లో ఉండి 2004 ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. 2004 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో ఆయన పనిచేశారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ బాధ్యతలను చేపట్టారు. తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో ఆయనకు గెలుపు లభించలేదు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆయన కాంగ్రెస్ నుంచి టీడీపీలో చేరారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2015 లో ఆయన శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవిని పొందారు. సీనియర్ నేతగా ఆయన మెతక వైఖరి ఆయనకు పదవులను తెచ్చి పెట్టలేకపోయిందనే వారు అనేక మంది ఉన్నారు. 2024లో టీడీపీ నుంచి జనసేనలో చేరిన మండలి బుద్ధ ప్రసాద్ తిరిగి అవనిగడ్డ నుంచి గెలిచారు. కానీ ఈసారి ఆయనకు మంత్రి వర్గంలో స్థానం లభించలేదు. సీనియర్ నేతగా ఉన్న మండలి బుద్ధ ప్రసాద్ ఎన్నికలకు ముందు జనసేనలో చేరి గెలవడమే మంత్రి పదవి దక్కకపోవడానికి కారణంగా చెబుతున్నారు. అయితే ఆయన మనస్తత్వం తెలిసిన పార్టీ అగ్రనాయకత్వం ఆయనకు ఏదో ఒక పదవి ఇవ్వాలని డిసైడ్ అయిందని తెలిసింది. మరోసారి ఆయనను డిప్యూటీ స్పీకర్ లేదా? మరో ముఖ్యమైన పదవిని కట్టబెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. కేబినెట్ ర్యాంక్ పదవి వస్తుందని చెబుతున్నారు. అదే జరిగితే మండలి బుద్ధ ప్రసాద్ అభిమానులకు ఆనందానికి కొదవ ఉండదు. మరి ఏం జరుగుతుందనేది చూడాలి.

# రెవెన్యూ సదస్సులకు మండల ప్రత్యేకాధికారుల నియామకం



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు ఆగస్టు 13**

జిల్లాలో త్వరలో జరగనున్న రెవెన్యూ సదస్సులకు మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా, డివిజన్‌స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఈ మేరకు గ్రామాల్లో సదస్సుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని ప్రత్యేకాధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సుల రిపోర్టును ప్రతిరోజూ జిల్లా కలెక్టరేట్‌కు, సిసిఎల్ఎకు పంపాలని సూచించారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । నెల్లూరు



# లిల్లీ... ఏంటీ ఈ లొల్లీ..!

**అనార్హుడికి అందలం**

**పిల్లలు లేరు కాని.. విధ్యాకమీటి చైర్మన్**

**అధికారుల అసమర్థత**

**అధికారి పార్టీ నాయకుల దౌర్జన్యం**


**స్కూల్‌లో పిల్లలు లేనీ వారికీ చైర్మన్ పదవీ..!**

**అధికార పార్టీ నాయకుల అండదండలతో కేజీబీవీ ఏస్ ఓ నిర్వాకం**

**ఎడిటర్, పెన్ పవర్, పుల్లల చెరువు ఆగస్టు 13**

అధికారం చేతిలో ఉంటే...ఆపార్టి నాయకుల అండ దండలుంటే ఏమైన చేయవచ్చు అంటు విధ్యాకమీటి చైర్మేన్ ఎన్నికలనే అభాసు పాలు చేసి,విధ్యాకమీటి ఎన్నికల విషయంలో కొత్తవిధానానికి తెరలేపిన సంఘటన చర్చాంశనీయం మారింది.పుల్లల చెరువు మండల కేంద్రము కేజీబీవీ పాఠశాలలో అధికార పార్టీ రాజ్యమేలుతుందంటే నిజమే అనిపిస్తుంది.గత 8వ తేదీ గురువారం జరిగిన స్కూల్ మేనేజ మెంట్ కమిటీ లో పుల్లల చెరువు మండల కేంద్రము కేజీబీవీ పాఠశాలలో పిల్లలు లేని వ్యక్తికి స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ పదవిని కేజీబీవీ పాఠశాల యస్ ఒ కట్టబెట్టిన సంఘటన ఆల్యంగా వెలుగులోకి వచ్చింది.పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు పూర్తి ఏకపక్షంగా జరిగేలా అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా దౌర్జన్యంగా అధికార దర్పణం సాగించారు. తాము చెప్పిన వారినే చైర్మన్ చేయాలని టీడీపీ నేతలు హుకుం జారీ చేశారు. పిల్లల బడిలో పెద్దల పెత్తనం చెలాయిస్తూ అధికారంలో ఉంటే ఏదైనా చెయవచ్చుఅన్న సామెతను నిజం చేస్తూ అధికార కూటమి నాయకులు లేనివి ఉన్నట్టు ఉన్నవి లేనట్లు సృష్టించటంలో ఆరితెరారు వారికి వత్తాసు పలుకుతూ ప్రభుత్వ జీ ఒ ను తుంగలో తొక్కుతూ అధికార పార్టీ నాయకులకు సపోర్ట్ చేసి స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ పదవిని పుల్లల చెరువు కేజీబీవీ పాఠశాల యస్ ఒ కట్టబెట్టిందని విశ్వశనీయ సమాచారం. బాహుబలి చిత్రంలో శివగామి అవతారం ఎత్తి నేను చెప్పిందే వేదం నేను రాసేది శాసనం అన్నటు వ్యవహరిస్తున్నా తీరు చూసి విద్యార్థినీ తల్లిదండ్రులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇటువంటి అధికారిని పై చర్యలు తీసుకునే అధికారులే లేరా... అంతే కాదు ఈమె గత 12 సంవత్సరాల కిందట నుండీ ఇదే పాఠశాలలో పనిచేస్తున్నా ఈమెకి బదిలీలు అన్న మాట తెలియదు. ఏ పార్టి అధికారంలో ఉంటే ఆపార్టి నాయకుల మాటలు వింటూ, విధేయత చూపుతుండటంపై ఇప్పటివరకు స్దాన చలనం లేకుండా పోయింది.

**కూటమి ప్రభుత్వ జీ ఓ కాదని:**కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలల అభివృద్ధి కోసం విధ్యాకమీటి ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించినా.. పుల్లలచెరువు కస్తూరభాగాంధి పాఠశాలలో మాత్రం యస్ ఓ నూతన జీఓ అమలు చేసి పెళ్ళికాని.. పిల్లలులేని... పసుపు సేనానికి చైర్మేన్ గా ప్రకటించడం విశేషం. ఈ విషయం పై స్పెషల్ ఆఫీసర్ లిల్లీ ప్రకాష్ వాణీ నీ వివరణ కోరగా ఎవరైతేనేమి స్కూల్ బాగోగులు చూసుకునేందుకు అని సమాధానం ఇచ్చింది. పిల్లలకు సంరక్షకుడుగా ఉంటున్నాడు అంటూ దాటవేసింది. ఈ విషయాన్ని అనవసరంగా వివాదం చేయవద్దని హెచ్చరిక దోరణితో మాటలాడారు.



## నామమాత్రంగా పనిచేస్తున్న

# కొమరోలు శాఖ గ్రంథాలయం

**వారానికి రెండు రోజులు మాత్రమే పనిచేస్తున్న శాఖా గ్రంథాలయం.**

**మిగిలిన నాలుగు రోజులు తెరుచుకోని గ్రంథాలయం ప్రధాన తలుపులు.**

**గ్రంథాలయ అధికారుల నిర్ణయం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్న పాఠకులు.**

**అనుకూలమైన పక్కా భవనం లేకపోవడం, శిస్తు రూపంలో ఆదాయం లభించకపోవడంతో నామ మాత్రంగా పనిచేస్తున్న గ్రంథాలయం.**

**నేడో రేపో శాశ్వత మూత దశలో కొమరోలు గ్రంథాలయం.**


**మంగళ ,శనివారాలలో లైబ్రరీ ఆధ్వర్యంలోనూ, మిగిలిన నాలుగు రోజులు స్వీపర్ ఆధ్వర్యంలో తాత్కాలింగా పనిచేస్తున్న గ్రంథాలయం.**

**గ్రంథాలయానికి వెళ్లి నిరాశగా తిరిగి వస్తున్న పాఠకులు.**

**గిద్దలూరు శాసనసభ్యులు అశోక రెడ్డి చొరవ తీసుకొని కొమరోలు శాఖ గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని పలువురు విజ్ఞప్తి.**

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 13**

కొమరోలు పట్టణంలోని శాఖ గ్రంథాలయం గత నెల రోజులుగా నామ మాత్రంగా పనిచేస్తున్నది. దీనితో గ్రంథాలయానికి వస్తున్న పాఠకులు తీవ్ర నిరాశను సౌకర్యానికి గురవుతున్నారు. కొమరోలు లో గత ఐదు దశాబ్దాల క్రితం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. అయితే గ్రంథాలయానికి పక్కా భవనం లేకపోవడంతో గ్రంథాలయం ప్రారంభం నుంచి కూడా అద్దె గృహాలలో నిర్వహిస్తూ వస్తున్నారు. దీనితో పాఠకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గతంలో శాఖ గ్రంథాలయానికి పక్క భవనం నిర్మించేందుకు స్థల సేకరణ జరిగింది .అయితే కొన్ని కారణాల వలన సదరు స్థలం రద్దు అయింది. కొమరోలు లోని శాఖ గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించి ఇవ్వాలని, లేదా ప్రభుత్వ భవనాలలో సౌకర్యం కల్పించాలని అనేకమంది గ్రంథ పాలకులు, జిల్లా గ్రంథాలయ శాఖ అధ్యక్షులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు .అయితే వారి విజ్ఞప్తులు కార్యరూపం దాల్చలేదు. కొమరోలు పట్టణంలో ప్రైవేటు గృహాలకు నెలసరి అద్దెలు విపరీతంగా పెరిగిపోవడంతో గ్రంథాలయ శాఖ మంజూరు చేసే నిధులకు ప్రైవేటు భవనాలు లభించని పరిస్థితి ఏర్పడింది. దీనితో గత ఐదేళ్లుగా ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గల పై అంతస్తులోని ప్రైవేటు గృహంలో శాఖ గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు. అయితే పై అంతస్థుకు వెళ్లేందుకు మెట్లు ఇరుకుగా ఉన్నందువల్ల వృద్ధులు, వికలాంగులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతూ గ్రంథాలయానికి వెళ్లేందుకు ఆసక్తి




చూపటం లేదు. ఇక మధ్య వయస్సు గలవారు, యువకులు ,విద్యార్థులు రోజుకు సగటున 40 నుంచి 50 మంది గ్రంథాలయానికి వెళ్లి గ్రంథాలను సద్వినియోగం చేసుకుంటున్నారు కొమరోలు శాఖ గ్రంథాలయంలో దాదాపు పదివేల గ్రంథాలు ఉన్నాయి. గ్రంథాలయం శుక్రవారం రెండవ శనివారం మినహా వారంలో మిగిలిన అన్ని రోజులు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి 7 గంటల వరకు పనిచేస్తున్నది . గ్రామపంచాయతీకి ఇంటి పన్ను రూపంలో వచ్చే ఆదాయంలో 18 శాతం గ్రంథాలయ నిర్వహణకు కేటాయించవలసి ఉన్నది. అయితే గ్రామపంచాయతీ గ్రంథాలయ నిర్వహణకు ఎలాంటి నిధులు మంజూరు చేయడం లేదని తెలిసింది. దీనితో గ్రంథాలయం నిర్వహణ భారంగా మారిందని చెబుతున్నారు .ఇక మార్కాపురం డివిజన్లోని పలు గ్రామాలలో గల గ్రంథాలయాల్లో పనిచేస్తున్న గ్రంథ పాలకులు పదవి విరమణ చేయటంతో వారి స్థానంలో ప్రభుత్వం కొత్తవారిని నియమించడం లేదు. దీనితో పొరుగు గ్రామాలలో ఉన్న గ్రంథ పాలకులకు ఇన్చార్జిలుగా నియమించి గ్రంథాలయాలను నిర్వహిస్తున్నారు. గిద్దలూరు లోని గ్రంథాలయంలో పనిచేస్తున్న లైబ్రరియన్ గత నెలలో పదవి విరమణ చేశారు. దీనితో కొమరోలు గ్రంథాలయంలో పనిచేస్తున్న లైబ్రరీయన్ ను గిద్దలూరు కు ఇన్చార్జిగా నియమించారు. కొమరోలు గ్రంథ పాలకురాలు మంగళ ,శని వారాలలో మాత్రమే కొమరోలు గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తుండగా ,మిగిలిన సోమ, బుధ ,గురు, శని ,ఆదివారాలలో గిద్దలూరు లోని గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. గ్రంథ పాలకురాలు గిద్దలూరు లో పనిచేస్తున్న నాలుగు రోజులలో కొమరోలు గ్రంథాలయంలో తాత్కాలిక ఉద్యోగిగా పని చేస్తున్న స్వీపర్ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు గ్రంథాలయాన్ని తెరిచి పాఠకులకు అందుబాటులో ఉంచుతున్నారు .అది కూడా కేవలం గ్రంథాలయం బయట ఉన్న టేబుల్ ల పై ఉన్న దినపత్రికలు మాత్రమే పాఠకులకు అందుబాటులో ఉంటున్నాయి .మిగిలిన గ్రంథాలు గల గదికి తాళం వేస్తున్నారు. దీనితో పాఠకులు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతూ గ్రంథాలయానికి దూరమవుతున్నారు.గతంలో కొన్ని వారాలలో మూడు రోజులు కొమరోలులో, మిగిలిన మూడు రోజుల గిద్దలూరులో గ్రంథ పాలకురాలు పనిచేసేవారు.ఆ విధానాన్ని కుదించి కేవలం కొమరోలు రెండు రోజులు మాత్రమే పనిచేసే విధంగా నిర్ణయించారు . ఇదే పరిస్థితి కొనసాగితే రాబోవు రోజులలో కొమరోలు లోని శాఖ గ్రంథాలయాన్ని పూర్తిగా మూసివేసే పరిస్థితులు కూడా ఏర్పడగలవని పాఠకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న గ్రంథాలయం మూతపడే స్థితికి రావడం పట్ల పలువురు పాఠకులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొమరోలు లోని శాఖ గ్రంథాలయానికి పక్కా భవనం మంజూరు చేయించి, పూర్వ వైభవం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు పాఠకులు గ్రంథాలయ శాఖ అధికారులు పాలకులు విజ్ఞప్తి చేస్తున్నారు.





## ఇసుక మట్టి అక్రమ తవ్వకాలు జరిగితే

# కఠిన చర్యలు తప్పవు





**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 13**


జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాను పూర్తిగా అరి కట్టేలా అవసరమైన చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. తమీమ్ అన్సారియా,అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉద యం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా అధ్యక్షతన ఇసుక జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా ను పూర్తిగా అరికట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవడం తో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.క్షేత్ర స్థాయిలో ఇసుక రీచులను సంబందిత అధికారులు తరచుగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇసుక రవాణాకు సంబంధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.సహజ వనరులను సమరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.గ్రామస్థాయిలో వీఆర్వో, వీఆర్ఏలు, గ్రామ కార్యదర్శి, కానిస్టేబుల్ లేదా మహిళా పోలీస్ ఉంటారని, వారి సేవలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్ ల వద్ద అవసరం మేరకు సిసి టి వి లను ఏర్పాటు చేయాలని కలెక్టర్,మైనింగ్ అధికారులను ఆదేశించారు.డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి.. ఎన్ఫోర్స్మెంట్ చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ కు సంబంధించి ఎలాంటి అవసరం వున్నా తెలియజేయాలన్నారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా.ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గట్టి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అన్ని స్టాకు పాయింట్లు,ఇసుక రీచుల వద్ద సీసీ కెమెరాల ద్వారా నిఘా పర్యవేక్షణను అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్.పి,నాగేశ్వర రావు, ఒంగోలు ఆర్ డి ఓ సుబ్బారెడ్డి,మైనింగ్ డి డి జగన్నాధ రావు, డిటిసి శ్రీమతి సుశీల,హౌసింగ్ పిడి పేరయ్య, డి పిఒ ఉషారాణి, మార్కాపురం మైనింగ్ ఎడి విష్ణువర్ధన్,అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారుల శ్రేయస్సే ట్రాఫిక్ పోలీస్ లక్ష్యం

## నగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ -హై స్పీడ్, ఓవర్ లోడింగ్ వాహనదారులకు కౌన్సిలింగ్

## వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరాలి -ట్రాఫిక్ సిఐ పాండురంగారావు



**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 13**

ఒంగోలు నగరంలో జనాభా పెరుగుదలతో పాటు వాహనాలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి.నగరంలో రోడ్లుచిన్నవిగా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.ప్రతిరోజు జిల్లా నలుమూలల నుండి విద్య,వైద్యం,ఉపాధి,పలు రకాల పనులపై ఒంగోలు నగరానికి వేలాదిమంది వస్తూ ఉంటారు.దీంతో ఒంగోలు నగరంలో ఏరోడ్డు చూసిన ఏ వీధి చూసిన ప్రజలు కిటకిటలాడుతూ ఉంటారు. దీనికి తోడు వాహనాలు పెరుగుదలతో అన్ని రోడ్లలో ట్రాఫిక్ జామ్ అవుతున్న నేపథ్యంలో ఎలాగైనా ట్రాఫిక్ ను కట్టడి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచనల మేరకు సిఐ పాండురంగారావు తనకున్న 39 మంది సిబ్బందితో ఒంగోలు నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేస్తున్నారు.ప్రతి ట్రాఫిక్ పాయింట్ ను గుర్తించి స్వయంగా ఆయనే వెళ్లి పరిశీలిస్తూ,సిబ్బందికి తగు సూచనలు చేస్తూ, వాహనదారులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు ట్రాఫిక్ సిబ్బంది పాటుపడాలని సిఐ పాండురంగారావు తన సిబ్బందికి నిత్యం సూచనలు చేస్తూ ఉంటారు.నగరంలోని ట్రాఫిక్ పాయింట్ల వద్ద డివైడర్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను అరికట్టడం చూసి ప్రజలు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా సిఐ పాండురంగారావు మాట్లాడుతూ నగరంలో దాదాపు మూడు లక్షల పైచిలుకు జనాభా పెరిగిందని, దానితోపాటు వాహనాలు కూడా పెరిగాయని,ఈ మధ్యకాలంలో నగరంలో షాపింగ్ మాల్స్ పెరగటంతో నగరంలోని చుట్టుపక్కల ప్రజలు నగరానికి వస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ జామ్ గాడిలో పెట్టేందుకు ఎస్పీ ఏ ఆర్ దామోదర్ దృష్టిపెట్టారని, అందులో భాగంగా ఎక్కువ మంది స్టాఫ్ ని పెట్టి వాహనదారులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తున్నామని ఆయన తెలిపారు.అలాగే నగరంలో స్కూళ్లు కాలేజీలకు వచ్చే విద్యార్థిని,విద్యార్థులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అలాగే ప్రయాణికుల సౌకర్యం కోసం ఆటోలు కూడా పెరిగాయని,ఆటో డ్రైవర్లకు కూడా ట్రాఫిక్ విధి విధానాలను తెలియజేస్తున్నామన్నారు. ఓవర్ లోడింగ్ తో వచ్చే వాహనాలు ట్రాఫిక్ ఆంక్షలు గుర్తించి ట్రాఫిక్ సిగ్నల్ గమనించి మరేఇతర వాహనాలకు,కానీ ప్రజలకు కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించేలా వారికి కూడా కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. నగరంలో పశువులు విపరీతంగా రోడ్లపైకి వస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని,అలాగే వాహనదారులకు ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుండటంతో గమనించిన ట్రాఫిక్ సిబ్బంది, పశువుల యజమానులకు సమాచారం అందించి పశువులను రోడ్లపైకి రాకుండా తమ ఇంటిదగ్గరే ఉంచుకోవాలని పశువుల యజమానులకు తెలియజేశామని సీఐ పాండురంగారావు చెప్పారు.యువకులు ఎక్కువగా త్రిబుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్,ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లను,వాడుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని,అలాంటి వారికి కూడా కౌన్సిలింగ్ ఇస్తున్నామని అన్నారు.మైనర్లకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని తెలిపార.ట్రాఫిక్ నిబంధనలు ట్రాఫిక్ పాయింట్లు వద్ద మైకుల ద్వారా వాహనదారులకు తెలియజేస్తున్నామని, వాహనదారులు సురక్షితంగా ఇళ్ళకి చేరుకోనేలా తగు సూచనలు తెలియజేస్తున్నామని సిఐ పాండురంగారావు తెలిపారు. సిగ్నల్ పాయింట్ల దగ్గర వాహనదారులు ఎరుపు లైటు వెలిగిన వెంటనే ఆగిపోవాలని, పచ్చ లైట్ వెలిగిన తరువాత ప్రయాణం చేయాలని,సిగ్నల్ టైమింగ్స్ ను గమనించి వాహనాలు నడపాలని, సురక్షితంగా వాహనదారులు వారి గమ్యస్థానానికి చేరుకునేలా ట్రాఫిక్ సిబ్బంది ఎల్లవేళలా వాహనదారులకు సూచనలు తెలియజేస్తారని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ ఆంక్షలు గమనించి,ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సహకరించి,సురక్షిత ప్రయాణం కొనసాగిస్తూ మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండేలా చేస్తూ,వాహనదారుల శ్రేయస్సు లక్ష్యంగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పనిచేస్తారని ఆయన తెలిపారు.

## మర్రిపూడి మండల తాసిల్దార్ ను కలసిన దేశం నాయకులు

**పొదిలి, వెన్ పవర్ ఆగస్టు 13**

మర్రిపూడి మండల తాసిల్దారుగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన జ్వాలా నరసింహారావును మంగళవారం నాడు మండల తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ నరసింహారావు ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు తహసిల్దార్ జ్వాలా నరసింహారావు ను కలసిన వారిలో మండల మాజీ ఎంపీపీ దాసరి వెంకటేశ్వర్లు, సీనియర్ దేశం నాయకులు ఎం నాగేశ్వరరావు, అంకెపల్లి రమణారెడ్డి తదితరులు ఉన్నారు

## గొడవలు జరిగిన కొట్లాటలు జరిగిన ఉపేక్షించేది లేదు

**బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ హరి కృష్ణ**





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 13 :**

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, సూచనల మేరకు బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ హరి కృష్ణ కర్లపాలెం సెంటర్ ను పరిసిలించి పోలీస్ స్టేషన్ సిబ్బందికి విసిబుల్ పోలీసింగ్ వల్ల ట్రాఫిక్ క్రమబద్దీకరించడమే కాకుండా, చైన్ స్నాచింగ్స్ గలాటాలు మొదలైన వంటివి కూడా చాలా మేరకు కట్టడి చేయాలనీ సమర్థవంతంగా తమ విధులు నిర్వహించాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రూరల్ గ్రామాలలో ఉన్న ప్రజలకు గొడవలు, గలాటాలు జరగకుండా అందరు మంచిగా సత్ ప్రవర్తన కలిగి ఉండాలని సీఐ తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి**

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13**

గిద్దలూరు పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ ఆవరణంలోని విశ్రాంత ఎన్జీవో భవనమునందు ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి ' ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొటికి రవీంద్రారెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, , బి యస్ నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు చెడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు భవిష్యత్తులో యువత మంచి సమాజ సేవకులుగా ముందు ఉండాలని కోరారు అప్పుడే ప్రపంచం దేశం కుటుంబం బాగుపడతాయన్నారు. స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి సామాజిక కార్యకర్తలకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్య ఫ్లెక్సీ వ్యవస్థాపకులు డాక్టర్ లొక్కు శరత్ బాబు, సంజీవిని ఆశ్రమం వ్యవస్థాపకులు ఓ రాజశేఖర్, మేమున్నాం సేవా



సమితి రక్తదాత చల్లా అశోక్ రెడ్డి, ముళ్లపాడు హై స్కూల్ విద్యార్థి బాల కళాకారుడు తొలిచూరి సాయి, బ్లాక్ బెల్ట్ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ కరాటే విజేత హేమలత, చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్ లను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల బిజెపి రూరల్ అధ్యక్షులు కాకనూరి తిరుపాల్రెడ్డి కరాటి మాస్టారు శ్రీనివాసులు,కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, విశ్రాంత ఎన్జీవో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే గ్రామసభల ముఖ్య ఉద్దేశం

**మండల ప్రత్యేక అధికారి ఉదయ భాస్కర్ స్పష్టం**



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 13**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ నెల 16వ తేదీ నుండి సెప్టెంబర్ 30 తేదీ వరకు రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మర్రిపూడి మండల ప్రత్యేక అధికారి ఏ ఉదయ భాస్కర్ చెప్పారు మంగళవారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని వెలుగు కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల స్పెషల్ ఆఫీసర్ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని పరిష్కరించాల సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు గ్రామసభల్లో వివా ద పద భూములను గుర్తించే వెంటనే వాటికి పరిష్కార మార్గం చూపే విధంగా అధికారులు కృషి చేయడం జరుగుతుందన్నారు అలాగే గ్రామ సభలో పాల్గొని సమస్యల గురించి అర్జీలు దాఖలు చేసే ప్రజలకు అందుకు సంబంధించిన రసీదులు కూడా అధికారులు ఇవ్వాల్సి ఉందన్నారు అంతేగాక గ్రామసభల్లో జిల్లా కలెక్టర్ తో పాటు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు కూడా ఏదో ఒక రోజు పాల్గొని గ్రామసభల తీరును పరిశీలించే అవకాశం ఉన్నందున మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పూర్తి రికార్డులతో గ్రామ సభలకు హాజరుకావాలని మండల ప్రత్యేక అధికారి ఉదయ భాస్కర్ కోరారు మండల తహసిల్దార్ జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ ప్రధానంగా గ్రామసభలు భూ సమస్యలపైనే జరుగుతున్నందున ఈ విషయాన్ని మండలంలోని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు సమావేశంలో మండల డిప్యూటీ తహసిల్దార్ భూపతి, గ్రామ పరిపాలనా అధికారులు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు చెట్టి చెర్ల లో సర్పంచ్ లకు పంచాయతీ

**కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం**

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 13**

బెస్తవారిపేట మండలంలోని చెట్టి చర్ల గ్రామపంచాయతీలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్ లకు గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొనవలసిన పద్ధతుల గురించి ఎంపీడీవో టీ పార్వతి అవగాహన కల్పించారు. చిట్టి చర్ల ఎస్ డబ్ల్యు పిసిచెట్టు దగ్గర క్లాప్ మిత్ర లకు చెత్త సేకరించి ఏ విధంగా తడి మరియు పొడి చెత్త విభజన షెడ్డు దగ్గర కంపోజ్ వర్మి కంపోస్ట్ ఎరువులు విధంగా తయారు చేయాలి అనే విషయాలను సర్పంచ్ లకు పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. గ్రామాలలో చెత్త ద్వారా సంపద సృష్టించుకునే విధానాన్ని మరియు గ్రామాలలో ఆదాయ మార్గాన్ని అన్వేషించి గ్రామాల అభివృద్ధికి వచ్చే ఆదాయ మార్గాలను సృష్టించుకోవాలన్నారు.గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు ఈ కార్యక్రమంలో టిఓటిలుగా ఈ ఓ ఆర్ డి రామాంజనేయులు పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు డిజిటల్ అసిస్టెంట్ లు జగదీష్ భరత్ గురు ప్రసాద్ రంగనాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డిస్ప్లే ద్వారా ఈ ఓ ఆర్ డి రామాంజనేయులు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు వివరించడం జరిగింది.చాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొనవలసిన పద్ధతుల గురించి ఎంపీడీవో టీ పార్వతి అవగాహన కల్పించారు. చిట్టి చర్ల ఎస్ డబ్ల్యు పి సి చెట్టు దగ్గర క్లాప్ మిత్ర లకు చెత్త సేకరించి ఏ విధంగా తడి మరియు పొడి చెత్త విభజన షెడ్డు దగ్గర



కంపోజ్ వర్మి ఏ విధంగా తయారు చేయాలి అనే విషయాలను సర్పంచ్ లకు పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. గ్రామాలలో చెత్త ద్వారా సంపద సృష్టించుకునే విధానాన్ని మరియు గ్రామాలలో ఆదాయ మార్గాన్ని అన్వేషించి గ్రామాల అభివృద్ధికి వచ్చే ఆదాయ మార్గాలను సృష్టించుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు ఈ కార్యక్రమంలో టిఓటిలుగా ఈ ఓ ఆర్ డి రామాంజనేయులు పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ లు జగదీష్ ,భరత్ గురు ప్రసాద్, రంగనాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డిస్ప్లే ద్వారా ఈ ఓ ఆర్ డి రామాంజనేయులు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు వివరించడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో గురుకుల పాఠశాల డేటా ఎంట్రీ ఆపరేటర్కు తీవ్ర గాయాలు

**ఉన్నత వైద్యం కోసం ఒంగోలు కు తరలింపు**

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13**



రాచర్ల ఫారం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆచారి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది సోమవారం నాడు రాత్రి ఆచార డ్యూటీ ముగించుకుని స్వగ్రామమైన ఆకవీడు వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న బొలెరో వాహనం రాచర్ల బస్టాండ్ సెంటర్లో వెనుక నుండి బలంగా ఢీకొంది దీంతో ఆచారి క్రింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఆచారిని గిద్దలూరు ప్రైవేట్ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఒంగోలు వైద్యశాలకు తరలించారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాచర్ల పోలీసులు తెలిపారు.

## ఆగస్టు 16 నుంచి గ్రామ రెవిన్యూ సదస్సులు

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13**



ఈ నెల 16 నుండి సెప్టెంబరు 30 వరకు గ్రామ రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశిల్దార్ ఎం ఆంజనేయ రెడ్డి తెలిపారు ఈ సదస్సుల్లో ఆర్వో వీఆర్వోలు సర్వేయర్'వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుండి సమస్యల పై అర్జీలు స్వీకరిస్తారని సమస్య అక్కడికక్కడే పరిష్కరించబడేది అయితే అక్కడే పరిస్కారం చూపడం జరుగుతుంది ని జఠిలం అయింది అయితే విచారించి పరిష్కరిస్తామని తెలిపారు గ్రామాల్లోని రైతులు'ప్రజలు ఈ సధస్సుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తహాశిల్దార్ ఆంజనేయ రెడ్డి కోరారు.

## కనపర్తి ఎత్తిపోతల పథకం నూతన అధ్యక్షుడుగా కృష్ణారావు



**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 13**

నాగులప్పలపాడు మండలం కనపర్తి ఎత్తిపోతల పథకం ఆయకట్టు కింద సుమారు 5, వేల ఎకరాలు మాగాని భూమి ఉంది.కనపర్తి గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తుంటారు.5 వేల ఎకరాల భూమికి కనపర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని పంపింగ్ చేస్తుంటారు.ఈ ఎత్తిపోతల పథకానికి నూతన అధ్యక్షులుగా ఈదర.వెంకట కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మంగళవారం ఒంగోలు మంగమూరు రోడ్డులో సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పగించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారని,కనపర్తి ఎత్తిపోతల పథక అభివృద్ధికి పాటుపడతానని, మాగాణి ఆయకట్టు కింద ఉన్న రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు 5వేల ఎకరాల రైతులకు అందేలా చేస్తానని ఈదర వెంకట కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమంలో కనపర్తి ఎత్తిపోతల పథకం సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

**విజిలెన్స్ ఈఈ వెంకటేశ్వర్లు**

**బెస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 13**

బెస్తవారిపేట మండలంలోని పలు గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాల పైన మంగళవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఈఈ కె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు 40 బృందాలుగా ఏర్పడి 1458 గృహ సర్వీసులు 222 వాణిజ్య సముదాయాలు 20 ఇతర సర్వీసులను ఏకకాలంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్రమంగా విద్యుత్ వాడుకుంటున్న 29 గృహ సర్వీసులను గుర్తించి వినియోగించిన 60 కిలో వాట్స్ అదనపు లోడ్ కు రూ 3,38,500 లు అపరాధ రుసుము ( జరిమానా) విదించారు.విద్యుత్ విజిలెన్స్ తనిఖీల్లో మార్కాపురం ఈఈ పి వి నాగేశ్వరరావు, విజిలెన్స్ డిఇ వి శ్రీనివాసరావు,మార్కాపురం డిఈఈ ఎస్ సియా నాయక్ , గిద్దలూరు డిఈఈ శేషగిరి రావు, మార్కాపురం డివిజన్ పరిధిలోని విజిలెన్స్ ఏఈలు, ఆపరేషన్ బెస్తవారిపేట ఏఇ సన్యాసి రావు గారు, అర్ధవీడు ఏఇ నారాయణ రెడ్డి,కంభం ఏఈ నర్సయ్య ,జేఈ లు, లైన్ ఇన్స్పెక్టర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లి తండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు



**పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 13**

తప్పిపోయిన బాలుడు తల్లితండ్రుల చెంతకు చేరడంతో కథ సుఖాంతం అయినా సంఘటన మంగళవారం జరిగింది.పొన్నూరు అర్బన్ సీఐ పీ.భాస్కర తెలిపిన వివరాల ప్రకారం పొన్నూరు పట్టణానికి చెందిన కందుల కళ్యాణ్ కుమారుడు కందుల మణికంఠ 12 వ తేది సాయంత్రం నుంచి కనిపించకుండా తప్పిపోయాడు.అన్ని చోట్ల వెతికినా తండ్రి కళ్యాణ్ పొన్నూరు పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సీఐ పీ.భాస్కర్ స్పందించి జిల్లా లోని పోలీస్ స్టేషన్ లకు సమాచారం అందించారు. ఫిర్యాది బంధువుల వివరాలు సేకరించి వారందరిని విచారించి తద్వారా తప్పిపోయిన పిల్లవాడిని మంగళగిరిలో ఉన్నట్లు తెలియడంతో అక్కడ నుండి పిల్లవాడి తీసుకొని వచ్చి తల్లి దండ్రులకు అప్పగించడం జరిగింది.చొరవ చూపి బాలుడు ఆచూకీ కోసం ప్రయత్నం చేసిన సీఐను మణికంఠ తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## వాహన దారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి




**బాపట్ల పెన్ పవర్ ఆగస్టు 13**

వాహన దారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి అని బాపట్ల మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ బీ.వి.రంగారావు అన్నారు.మంగళవారం స్థానిక చీల్ రోడ్డు సెంటర్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.దీనిలో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించకుండా తిరుగుతున్న పాఠశాల బస్లను, పరిమితికి మించి పిల్లలను తరలిస్తున్న ఆటో లపై అపరాధ రుసుము విధించారు.అలాగే ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారినీ ఆపి తనిఖీ చేశారు .సరైన పత్రాలు చూపని వాహనాలకు అపరాధ రుసుం వసూలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి: ఎంపీపీ



**పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 13**

గ్రామాల అభివృద్ధికి అధికారులతో సర్పంచ్ లు సమన్వయంతో కృషి చేయాలని పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, సర్పంచుల రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో చెత్త వ్యర్థాల ద్వారా సంపదను సృష్టించే విధానాన్ని ఈఓపిఆర్డి ప్రసాదరావు శిక్షణ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి తోడ్పాటు ఇతర అంశాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## పృద్వి చంద్ర మృతదేహానికి ఇంటూరి నివాళులు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 13**

మంగళవారం రాత్రి బొంతవారిపాలెం వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో కందుకూరు పట్టణం కోటారెడ్డి నగర్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి ముల్లూరి పృధ్వీచంద్ర (27) మృతి చెందారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం పృథ్వీచంద్ర మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి తల్లిదండ్రులు మల్లికార్జునరావు ప్రమీలను, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, పలువురు నాయకులు ఆయన వెంట ఉన్నారు.



# ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో త్రుటిలో తప్పిన ప్రమాదం

83,84,85

ఃడివైడర్ రాయిని గుద్ది కారు బోల్తా ఏడుగురికి స్వల్ప గాయాలు

ఃసంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ దామోదర్

**సింగరాయకొండ, పెన్ పవర్ ఆగస్టు 13**

తరచూ రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్న 16 వ జాతీయ రహదారి పై సింగరాయకొండ సమీపంలోని ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో రోడ్డు మధ్యలో ఉన్న రాయిని ఒక కారు ఢీకొన్న సంఘటన లో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.ఈ ప్రాంతాన్ని ప్రమాద ప్రదేశంగా( బ్లాక్ స్పాట్ గా ) పోలీస్ లు గుర్తించారు. ఈ ప్రాంతం లో ప్రత్యేక సైన్ బోర్డులు, స్టిక్కర్ లు, రోడ్డు ప్రమాద నివారణకు చేపట్టాల్సిన అవసరం ఆయన చర్యలు చేపట్టారు. సరిగ్గా ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలోకి వచ్చేసరికి వాహనాలు ప్రమాదానికి గురవుతూనే ఉన్నాయి. ఇక్కడ మానవ తప్పిదాలు, వాహన చోదకుల తప్పిదాలు, స్పష్టంగా కన్పించడం తో ప్రమాద రహిత ప్రదేశంగా చర్యలు తీసుకోవడంలో జిల్లా పోలీస్ లు ముందుకు అడుగులు వేస్తున్నారు.జిల్లా ఎస్పీ దామోదర్ సింగరాయకొండ సర్కిల్ పోలీస్ అధికారి తో పాటు స్టేషన్ ఎస్సై తో ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. స్థానిక పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేశారు.ఎమర్జెన్సీ లాండింగ్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు ఝామున ఎ పి 37 సి డబ్ల్యూ 2737 వాహనం తిరుపతి నుండి నరసాపురం వెళ్తుండగా ప్రమాద వశాత్తూ ఎమర్జెన్సీ లాండింగ్ వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న పెద్ద రాయిని గుద్దు కోవడం తో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.తిరుపతి నుండి వస్తు ప్రమాదానికి గురైన వాహనం లో ఉన్న వారి ఎటువంటి ప్రమాదం జరగలేదు.ఈ ప్రమాదం లో టెంపాలో ఉన్న 12 మంది లో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయలయిన వారిని చికిత్స నిమిత్తం ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘన జరిగిన వెంటనే సింగరాయకొండ పోలీస్ లు, హై వే మొబైల్ సిబ్బంది చేరుకుని ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం తో పాటు అవసరమైన సహాయక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో సింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య, ఎస్సై తుళ్లూరు శ్రీ రాం, ఎ ఎస్ ఐ మహబూబ్ భాష, సిబ్బంది చర్యలు చేపట్టారు.







# ర్యాగింగ్ మానసిక రుగ్మత





**బాపట్ల పెన్ పవర్ ఆగస్ట్ 13**

ర్యాగింగ్ మానసిక రుగ్మత అని బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్. వినోద అన్నారు.సోమవారం జాతీయ ర్యాగింగ్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులందరికీ సహాయక, సమ్మిళిత వాతావరణాన్ని సృష్టించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలను ఆమె తెలియజేశారు. అటువంటి పద్ధతులను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని ఆమె కోరారు. ర్యాగింగ్కు సంబంధించిన సంఘటనలను నివేదించడం, పరిష్కరించడం కోసం ఉన్న చర్యలను కూడా ఆమె వివరించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, తద్వారా ఆ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవగాహన మెటీరియల్ల పంపిణీ విద్యార్థులు తమ సమస్యలు మ సూచనలను తెలియజేయడానికి ఓపెన్ ఫోరమ్లు ఉన్నాయని, ఈ కార్యక్రమం విద్యార్థుల సంక్షేమం యొక్క అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టడానికి సురక్షితమైన, వేధింపులు లేని విద్యా అనుభవాన్ని అందించడానికి కళాశాల అంకితభావాన్ని విజయవంతంగా బలోపేతం చేసిందన్నారు. డాక్టర్ ఇ గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓ.ఎస్. ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్లెస్సి సాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఫణీంద్ర కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర బోధన బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్తి భారత్ కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 13**

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు నందు నేడు మాదక ద్రవ్యాల వినియోగం యొక్క ప్రమాదాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించే నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం పెరగడం ప్రమాదకరమని తెలియజేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఇతర అనేక అవ లక్షణాలు అలవాటయి కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని తెలియజేశారు. ముఖ్యంగా యువతీ యువకులు, విద్యార్థిని విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, ఎవరైనా వాటికి అలవాటు పడితే వారిని సరైన మార్గంలో పెట్టడానికి కృషి చేయాలని విద్యార్థిని విద్యార్థులని కోరారు. అనంతరం నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ విద్యార్థిని విద్యార్థుల చేత చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి రామాంజనేయులు, డాక్టర్ పి రాజగోపాల్, కే నరేష్ రాజా, కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న కందుకూరులో అన్న క్యాంటీన్ పునఃప్రారంభం

### ప్రారంభించనున్న ఎమ్మెల్యే ఇంటూరి

### పేదలకు కడుపునిండా నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం

### 5 రూపాయిలకే టిఫిన్, లంచ్, డిన్నర్




**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 13:**

అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్ లను తిరిగి ప్రారంభిస్తామని ఎన్నికలకు ముందు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.100 రోజుల్లో అన్న క్యాంటీన్ లు ప్రారంభించాలని ప్రకటించిన అనుకున్న దానికంటే 2 నెలలు ముందుగానే క్యాంటీన్ ల ప్రారంభం కానుంది.2018-19 ఎన్నికల ముందు వరకూ 4 కోట్ల 60 లక్షల మందికి ఆహారం సరఫరా రూ. 5 రూపాయిలు మాత్రమే లబ్దిదారుల నుంచి వసూలుచేసి మిగిలిన భారమంతా ప్రభుత్వమే భరించింది. 2019ఆగస్ట్ ఒకటో తేదీన జగన్ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను రద్దు చేసి పేదల పొట్ట కొట్టింది. క్యాంటీన్ల భవనాలను ఇతర అవసరాలకు ఉపయోగించుకుంది. ఈనెల 15 నుంచి అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా టెండర్లను హరేకృష్ణ మూవ్ మెంట్ సంస్థ దక్కించుకుంది.ఈ సంస్థ ఇప్పటికే అక్షయపాత్ర పేరుతో బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తుంది. ఆగస్ట్ 15న కృష్ణా జిల్లా గుడివాడలో క్యాంటీన్లను సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు. ఆ మరుసటి రోజు మిగిలిన 99 క్యాంటీన్లను స్థానిక మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారు.

**మిగిలిన 103 క్యాంటీన్లను సెప్టెంబర్ ఐదో తేదీన ప్రారంభిస్తారు.**

అన్న క్యాంటీన్ల కోసం ప్రత్యేకంగా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. కందుకూరులోని పెద్ద బజార్లో, కూరగాయల మార్కెట్ సెంటర్ లో అన్నా క్యాంటీన్ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా 16వ తేదీ ప్రారంభమవుతుంది.

## అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించే ప్రసక్తి లేద: ఎస్సై వెంకటేశ్వర్లు




**వేటపాలెం,పెన్ పవర్ ,ఆగస్టు 13**

వేటపాలెం ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎం.వెంకటేశ్వర్లు కార్యరంగంలోకి దిగారు.మంగళవారం పందిళ్ళపల్లి లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్లును ఆయన పట్టుకుని వేటపాలెం స్టేషన్ కు తరలించారు.డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు.గట్టి నిఘాపెట్టి మండలంలో నిరంతరం పోలీసు బృందాలు గస్తీ తిరుగుతాయని ఆయన వివరించారు.

## కన్నా లక్ష్మీ నారాయణకు శుభాకాంక్షలు తెలిపిన నిజాం



**బాపట్ల పెన్ పవర్ ఆగస్టు 13**

మాజీ మంత్రి వర్యులు, సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ జన్మ దినం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ టీడీపీ నాయకులు నిజాం, మీరా శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కన్నా నివాసంలో ఆయన్ను కలసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మి లక్ష్మి నారాయణ నిజాం ను ఆశీర్వదించారు. రాబోవు రోజుల్లో టీడీపీ పార్టీ లో మంచి భవిష్యత్ ఉంటుంది అని తెలిపారు.

## నేడు డ్రైనేజీకి శంకుస్థాపన

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 13:**

పట్టణంలోని కోవూరురోడ్డులో గల అగపే చర్చ్ నుంచి - ఉప్పుచెరువురోడ్డులోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం వరకు 26.10 లక్షలతో నిర్మించబోయే డ్రైనేజీ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుంది అని ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై, శ్రీ రాజరాజేశ్వరి గుడి దగ్గర శంకుస్థాపన చేస్తారు అని తెలిపారు. కావున తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.



# బాపట్లలో ఘనంగా హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ







**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 13**

ప్రధాని మోదీ, ఏపీ సి.ఎం నారా చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు బాపట్లలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై, కార్యాలయాలపై, వాహనాలపై జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో స్కూల్ వద్ద నుండి అంబేద్కర్ సర్కిల్ నుండి యూటర్న్ తీసుకోని భావన్నారాయణ స్వామి గుడి, ఎమ్మార్వో ఆఫీస్ మీదగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జెండా ఊపి ప్రారంభించారు.నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది,విద్యార్థులు, ఎన్ సి సి క్యాడేట్స్ జాతీయ జెండాలు, 50 అడుగుల జాతీయ జెండా చేతపట్టి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ....

దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అని వంద లాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్ష లాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమర వీరుల బలిదానాల ఫలితంగా ఈ రోజు దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్‌ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసే వారని, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావనే కారణమైందని అన్నారు. అంతటి మహోన్నత చరిత కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై, కార్యాలయాలపై, వాహనాలపై జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ అహ్మద్ జానీ,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ,టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మోదుగుల శంకర్ రెడ్డి. పమిడి రవీంద్ర. సరోజినీ జీవన్.మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన సర్పంచ్‌లు



**పీసీపల్లి పెన్ పవర్ ఆగస్టు 13**

ఇటీవల పీసీపల్లి నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ ఉషా ను మండలంలోని గుదేవారిపాలెం సర్పంచ్ శ్యాంషన్ , నేరేడుపల్లి సర్పంచ్ పల్లా మల్లికార్జున , తలకొండ పాడు సర్పంచ్ మాల్యాద్రి మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పేరుకుపోయిన రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమెను కోరారు. అనంతరం తహశీల్దార్ ఉషా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, రెవిన్యూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారిస్తామన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రని కలిసిన తహశీల్దార్ ఉషా



**పీసీపల్లి పెన్ పవర్ ఆగస్టు 13**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆయన నివాసంలో పీసీపల్లి తహశీల్దార్ ఉషా మంగళవారం మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి తనను పరిచయం చేసుకున్నారు.

## సర్పంచ్‌లకు కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం

**ఎంపీపీ తులశమ్మ, ఎంపీడీవో మస్తాన్ వలి**





**పెన్ పవర్, కంభం ఆగస్టు 13:**

గ్రామాలలో చేపట్టే కార్యక్రమాల కోసం సర్పంచులకు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కంభం మండల పరిషత్ కార్యాలయంలో 14 పంచాయతీల సర్పంచులు కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్ వలి ఎంపీపీ తులసమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీల లో జరిగే శానిటేషన్ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. చిన్న కంభం గ్రామపంచాయతీ లో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. సదరు షెడ్డు నందు ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్తను చెట్టు దగ్గరికి చేర్చి ఏ విధంగా సెగ్రికేషన్ చేసి వాటికి సంబంధించిన తొట్లల్లో చెత్తను నింపడం కార్యక్రమంలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎంపీడీవో మస్తాన్ వలి ఈ ఓ ఆర్ డి విజయలక్ష్మి ఎంపీపీ సర్పంచులు అందరు పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాలకు సంబంధించిన పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

**-తహహసీల్దారు సుశీల**

**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ ఆగస్టు 13**



ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రెవిన్యూ శాఖ ఉత్తర్వులను అనుసరిస్తూ ఈనెల 16వ తేదీ నుండి రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించే సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహ సిల్దారు సుశీల పేర్కొన్నారు.స్థానిక రోశయ్య మీటింగ్ హాల్లో మంగళవారం గ్రామ రెవెన్యూ సదస్సుల నిర్వహణ నిమిత్తం గా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో సరస్సులు ఏర్పాటు చేస్తుందన్నారు.భూ యజమానులు వారి సమస్యలను అర్జీ రూపంలో ఈ సందర్భంగా అందించాలని తెలిపారు.వాటిని పరిశీలించి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు సర్వేయర్లు, వీఆర్వోలు,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,దేవాదాయ శాఖ అధికారులు, రిజిస్ట్రేషన్ విభాగం ఉద్యోగులు సదస్సులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.ప్రజల నుంచి వచ్చిన అర్జులను స్వీకరించి వాటి పరిష్కారం కోసం గా ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.నీటి తీరువా బకాయిల వసూలు పై ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వూసా రాజేష్,మండల వ్యవసాయ శాఖ అధికారిణి సునీత, ఈవోపీఆర్డి శేఖర్ ఇతర శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జండా రూపకర్త పింగళికి నివాళి





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13**

గిద్దలూరు శాఖ గ్రంథాలయం లో మంగళవారం నాడు గ్రంథ పాలకురాలు ఎన్ ఎం ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య ' బళ్లారి రాఘవ త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం "హర్ ఘర్ తిరంగా" ప్రతిజ్ఞ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు

## కన్నా లక్ష్మి నారాయణ జన్మదిన వేడుకలలో పాల్గొన్న

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడపా మోహన్ మాదిగ





**పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 13:**

మాజీ మంత్రి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు సత్తెనపల్లి నియోజకవర్గకేంద్రంలోని వెంకటేశ్వర కళ్యాణ్ మండపంలో లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ పాల్గొని దుశ్యాలువుతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ అభిమానులు గుంటూరు నగరంలోని శ్రీనివాసనగర్ ఏడవ లైన్లో ఉన్న మాతాజీ వృద్ధాశ్రమంలో మాజీ మంత్రి ప్రస్తుత సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణపుట్టినరోజునుపురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదానం మరియు వృద్ధులకు దుప్పట్లు పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ గుంటూరు మేయర్ కన్నా నాగరాజు, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ పాల్గొని వృద్ధులకు అన్నదాన, దుప్పట్లు పంపిణీ చేశారు, అనంతరం రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే తన నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్న లక్ష్మి నారాయణ తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం లో భావి తరాలకు ఆదర్శ ప్రాయమైన విలువలతో కూడిన రాజకీయాలను నేర్పారని నేటి తరం నాయకులను సైతం ప్రభావితం చేయగల అభివృద్ధి కార్యక్రమాలను ఆయా నియోజక వర్గాల్లో చేసి చూపించారని, గతంలో కన్నా లక్ష్మీనారాయణ మంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సోదరులకు ఎంతగానో సహాయ సహకారాలు అందించారని, అణగారిన వారికి లక్ష్మీనారాయణ ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు. నేడు మాజీ మంత్రి మరియు ప్రస్తుత సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఇలా అన్నదాన కార్యక్రమం చేయడం చాలా సంతోషకరంగా ఉంది అని వారు తెలిపారు. వారు భవిష్యత్తులో ఉన్నత పదవులు స్వీకరించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని వేడుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమం కన్నా లక్ష్మీనారాయణ ఆత్మీయులు, కుల సంఘ నాయకులు పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చాకచక్యంగా గేదెకు డెలివరీ చేసిన డాక్టర్ వంశీ





**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 13**

మండలంలోని శామీర్ పాలెం గ్రామం లో కమ్మ వెంకట నరసింహ కు చెందిన చూడి గేదెకు మంగళవారం పోకూరు పశు వైద్యాధికారి పులి వంశీ చాకచక్యంగా డెలివరీ చేశారు. డాక్టర్ వంశీ మాట్లాడుతూ గేదె నెలలు నిండినప్పటికీ ఈనక పోవడం తో యజమాని ఫోన్ లో సంప్రదించారన్నారు . దీంతో సిబ్బంది తో కలిసి గేదెను పరీక్షించగా దూడ కడుపులో తల పక్కకు తిరిగి ఉండడం , ముందు కాళ్ళు గిట్టల వద్ద మడత పడి ఉండడం వల్ల ఈనలేకపోయిందని నిర్ధారించారు . అనంతరం కడుపులో ఉన్న దూడను సరిచేసి గంటకు పైగా శ్రమించి దూడను బయటకు తీశారు. ప్రస్తుతం గేదె - దూడ ఆరోగ్యం గా ఉన్నాయని తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా సంఘటన స్థలానికి చేరుకుని చాకచక్యంగా డెలివరీ చేసిన, డాక్టర్ వంశీ కి, సంవర్థక సహాయకులు కిరణ్, తిరున్, చౌడయ్య యజమాని కృతజ్ఞతలు తెలిపారు.

## పండగల హర్ ఘర్ తిరంగా జాతీయ పతాక ర్యాలీ

**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 13**




హర్ ఘర్ తిరంగ" చొరవ ప్రతి పౌరునిలో దేశభక్తి యొక్క లోతైన భావాన్ని, జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతపై మరింత అవగాహనను పెంపొందించేలా 120 అడుగుల జాతీయ పతాకాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఉప్పుగుండూరు గ్రామంలో ర్యాలీగా నిర్వహించారు. స్ఫూర్తితో,కేంద్ర ప్రభుత్వ ;సహకారంతో,సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో;భారతదేశ జాతీయ పతాకం,మన ప్రియమైన తిరంగా గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా మంగళవారం సంతనూతలపాడు నియోజవర్గం ఉప్పుగుండూరు లో భారత్ ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ,భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా జనరల్ సెక్రెటరీ మండవ రామకృష్ణ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా యాత్ర బాపట్ల పార్లమెంటు భారతీయ జనతా యువమోర్చా జనరల్ సెక్రెటరీ యల్.తేగ్ర ఆధ్వర్యంలో 120 అడుగుల జాతీయ జెండా తో జడ్పీ హైస్కూల్,సరస్వతి హై స్కూల్,ఆక్స్ఫర్డ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యార్థులతో ఉప్పుగుండూరు గ్రామంలో ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉప్పుగుండూరు సర్పంచి జయమ్మ,టొబాకో బోర్డ్ మెంబర్ పోద వరప్రసాద్,బిజెపి మండల అధ్యక్షులు పెంట్యాల వెంకట సుబ్బారావు,టిడిపి గ్రామ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, ఉప్పుగుండూరు జనసేన అధ్యక్షులు బాలిశెట్టి నాగేశ్వరరావు,మనోహర్ రెడ్డి,పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెండ్యాల శ్రీనివాసరావు,బిజెపి బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు బాలినేని చెంచు రెడ్డి,.సోషల్ మీడియా కళ్యాణ్ రెడ్డి,ఎస్ఎన్ పాడు రూరల్ అధ్యక్షులు బొడ్డుపాటి వెంకటేశ్వర్లు, రాయపూడి సుదర్శనం, గంగవరపు ఏబు,రాయపూడి సురేష్,దేసు రాంబాబు,జాష్టి బ్రహ్మయ్య శ్రీనివాసరావు మక్కెన నాగేశ్వరావు.పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 13**

మండలంలోని ఆళ్ళమూడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో టి ఊ హేరాణి,ప్రజా ప్రతినిధులతో కలసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మంగళవారం ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి,జడ్పీటీసీ తీరువీధుల ఉదయ భాస్కరిల తో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు వండి వడ్డించే భోజనంను వారు రుసి చూసి సంతృప్తిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో డి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గుండ్ల సముద్రంలో ఎస్సీ రైతులకు ఉచితంగా నవధాన్యాల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 13**

మరిపూడి మండలం లోని గుండ్ల సముద్రం గ్రామంలో మంగళవారం నాడు పకృతి వ్యవసాయ ఎస్సీ రైతులకు ఉచితంగా నవధాన్యాల కిట్ లను పంపిణీ జరిగింది ఎస్సీ కార్పొరేషన్ పకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు అలాగే ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులకు వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను అందజేయడం జరిగిందని పకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వై మేరీ చెప్పారు పకృతి వ్యవసాయంలో మంచి ఉపయోగాలు ఉంటాయని ఆమె తెలిపారు పకృతి వ్యవసాయ శాఖ సలహాలు సూచనలను పాటిస్తూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆమె రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురజాల మరియ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏక్ పేడ్ మా కే నామ్"
## అమ్మ పేరున మొక్కలు నాటిన గౌతమ్ అశోక్..




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,13.**

నగరంలోని స్థానిక 14వ డివిజన్ సంతపేట పరిధిలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉప అధ్యక్షులు గౌతమ్ అశోక్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ లో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటమని పిలుపునిచ్చారు.వారు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం తమ తల్లి సుబ్బరత్నం గుర్తుగా ఒక మొక్కను నాటి ఆ ఇంటి యజమానురాలు దత్తత ఇచ్చారు.వారు కూడా సంతోషంగా ఆ మొక్కను జాగ్రత్తగా చూసుకుంటామని వారికి మాట ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మనం నాటిన మొక్క ఒక్కటైనా జాగ్రత్తగా చూసుకుంటే పెరిగి పెద్దదై వృక్షమౌతుందని,దాని ఫలాలు భావితరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. వందల మొక్కలు నాటి వాటికి పోషణ చేయకపోతే మనం ఆశించిన ఫలితాలు రావని,మన ప్రధాన ఉద్దేశం దెబ్బతింటుందని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లరి రామయ్య తదితరులు ఉన్నారు.

## ధాన్యం రైతులను ఆదుకున్న ముఖ్యమంత్రి

**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 13**




దేశానికి వెన్నెముకగా ఉన్న రైతులను గత ప్రభుత్వం అబద్ధపు మాటలతో,అబద్ధపు హామీలతో వంచించిందని నాగులుప్పలపాడు మండల రైతు సంఘం అధ్యక్షులు మున్నంగి పున్నారెడ్డి అన్నారు. ఆరుగాలం పండించిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా రైతులనునట్టేట ముంచిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతులను పూర్తిగా అణగదొక్కే ప్రయత్నం చేస్తే,ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి రైతన్నలకు అండగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబడ్డారన్నారు. రైతులను ఉన్నతంగా చూడాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వంలో 84,724 మంది రైతులకు 16,74.47కోట్ల బకాయిలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు అందించే కార్యక్రమం చేపట్టారని,ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయలను రైతులకు అందించడం జరిగిందని. రైతులు మేలుకోరే వ్యక్తి ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడని,రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుందని మున్నంగి పున్నారెడ్డి అన్నారు.

## బదిలీపై వెళ్తున్న సిఐకు ఘన సన్మానం

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 13**

ప్రకాశం జిల్లా,కనిగిరి నియోజకవర్గంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సేవలందించిన మంగళవారం బదిలీ పై గుంటూరు వెళ్తున్న సందర్భంగా పామూరు సీఐ రామనాయక్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, డివి మనోహర్, షేక్ గౌస్ బాషా, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# జల జీవన మిషన్ ద్వారా ఇంటింటి కోలాయ్ నీరు

**దొనకొండ, పెన్ పవర్ ఆగస్టు 13**

దొనకొండ లో అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న ఇవాల్టి వైవి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ మధుసూదన్ రావు జల జీవన మిషన్ ద్వారా ఇంటింటి కోలాయ్ నీరు ఎలా సరఫరా చేయాలి పల్స్ సర్వే యాప్ ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సమావేశం దొనకొండ మండల అభివృద్ధి కార్యాలయం సమావేశం హాలు నందు ఏర్పాటు చేయడమైనది. ప్రకాశం జిల్లా దొనకొండ మండలంలోని అన్ని పంచాయతీలలో జల జీవన్ మిషన్ ద్వారా నీరు సరఫరా చేసే విధంగా కృషి చేపట్టాలని మీరు ఎన్నిసార్లు విడుదల చేస్తున్నారు ఒక్కొక్క ఇంటికి అవసరమైన నీటిని విడుదల అవుతుందా లేదా అనే పల్స్ సర్వే ద్వారా తెలుసుకొని త్రాగునీటి అవసరం ఏమాత్రం ఉంది అని దాన్ని తీర్చే విధంగా ఎలా ప్రతమే మార్గాలు ఏర్పాటు చేయాలని అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ ఒ ఆర్ డి వై వి



ప్రసాద్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ రావు మాట్లాడుతూ పల్స్ సర్వే యాప్ ద్వారా ఎంత మేర నీరు అవసరమై ఉన్నది ప్రజలకు అందించే విధంగా చూడాలంటూ పల్స్ సర్వే ద్వారా ఎంత నీరు అవసరమై ఉన్నది అనే అంశాలపై జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటింటి



కోలాయిని ఏర్పాటు చేయాలంటూ లోటుపాట్లను తెలుసుకొని వాటిని సవరించాలని చర్చించడమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి వై వి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ రావు, పంచాయతీ సెక్రటరీలు ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు మండలం విద్యార్థులకు ద్వితీయ, తృతీయ బహుమతులు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 13**

ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుళ్ళపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మండలంలోని పెసర్లంక,సూరేపల్లి ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ద్వితీయ తృతీయ స్థానాలు సాధించినట్లు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు దేశ స్వతంత్ర కోసం చేసిన త్యాగాలను నేటితరం విద్యార్థి,విద్యార్థులకు తెలియచేయుటకు దేశభక్తిని పెంపొందించడంలో విద్యార్థులు యొక్క మేదోశక్తిని పెంపొందించడానికి, క్విజ్ దోహదం చేస్తుందన్నారు. ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంటు గుర్రం మురళీ మోహన్ మాట్లాడుతూ ఈ క్విజ్ పోటీలు లలో జిల్లావ్యాప్తంగా 25 టీములు పాల్గొనడం జరిగిందని ప్రధానంగా స్వతంత్ర దినోత్సవం పోరాటాల చిత్రాలు , జాతీయ నాయకులు యొక్క ఫోటోలు, ఆడియో,విడియో ద్వారా మొదటిగా ప్రిలిమినరీ రౌండ్ నిర్వహించి ఫైనల్ ఫైనల్ రౌండ్ లో 6 ఆరు టీములకు నిర్వహించడం జరిగిందన్నారు. ద్వితీయ స్థానం సూరేపల్లి వి పి అండ్ జి ఎస్ ఎమ్ హై స్కూల్ విద్యార్థులు పి ఆదర్శ బాబు ఏబీవీ శ్రీనివాస్ ఎం హర్ష మణికంఠ తృతీయ స్థానం సాధించగా,భట్టిప్రోలు మండలంలోని పెసర్లంక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టి సునీత ఎం భవ్య శ్రీ, ఎం తేజశ్రీ దక్కించుకోగా, ప్రోత్సాహక బహుమతులు విజేతలుగా భట్టిప్రోలు విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు విజయం సాధించారని ఆయన తెలియజేశారు.

## పోస్టల్ సేవలువినియోగించుకోండి సూపర్డెంట్ జీ శ్రీనివాసులు

**దొనకొండ, పెన్ పవర్ ఆగస్టు 13**

దొనకొండ సూపర్డెంట్ జి శ్రీనివాసులు ఆధ్వర్యంలో దొనకొండ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లతో మరియు ఏజెంట్లతో అవగాహన కార్యక్రమాన్ని దొనకొండ పోస్ట్ ఆఫీస్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. మార్కాపురం సూపర్డెంట్ జి శ్రీనివాసులు మరియు ఇన్స్పెక్టర్ కంభం ఎం అలీ మరియు దొనకొండ సబ్ పోస్ట్ మాస్టర్ హర్షిత్ ఖాన్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ అభివృద్ధి పలు కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం వారి చే ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు అందేలా చూడాలంటూ వారు వివరించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ జి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈరోజు దొనకొండ 14 మంది బ్రాంచ్ పోస్ట్మాస్టర్ లతో ఇన్సూరెన్స్ మరి అకౌంట్స్ వివరిస్తూ ఇతరుల బ్యాంకుల కంటే పోస్ట్ ఆఫీస్ అధికంగా వడ్డీ ఇస్తుందంటూ అన్ని సౌకర్యాల్లో వెనుకంజ వేయకుండా ప్రతి ది సౌకర్యం కల్పిస్తుందని సెంట్రల్ గవర్నమెంట్ స్కీం వల్ల నడుస్తున్న ఈ పోస్ట్ ఆఫీస్




ను వెనుకంజ వేయకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇతరుల బ్యాంకులతో పోలిస్తే పోస్ట్ ఆఫీస్ ఎక్కువ వడ్డీ రాయితీ కల్పిస్తుందని ఇన్సూరెన్స్ అకౌంట్స్ ప్రతిదీ ఏర్పాటు చేస్తుందని మరెన్నో విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, మస్తాను, శివ బాబు, మరియు 14 బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విలువలుతో పాటు మానవత్వం కలిగిన
## వ్యక్తి తహసిల్దార్ మధుసూదన్ రావు..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు, 13**

విలువలతో పాటు మానవత్వం కలిగిన వ్యక్తి తహసిల్దార్ పి మధుసూదన్ రావు.ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.ఇటీవలే కొత్తపట్నం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం లిటిల్ చాంప్స్ అకాడమి ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు మరియు వారి మిత్రబృందం ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. గతంలో పలుచోట్ల తహసిల్దార్ గా పనిచేసి మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు.అంతేకాకుండా బాధ్యతాయుతమైన అధికారిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కరించటంలోనే కాకుండా విలువలతో కూడిన మానవత్వం కలిగిన ఒక మంచి మనిషిగా ఆయనకు గుర్తింపు ఉంది.సమాజ సేవ లక్ష్యంగా కూడా ఆయన పనిచేస్తారు.వివాదాలకు తావు లేకుండా పనిచేయటం ఆయన ప్రత్యేకత.తన కార్యాలమునకు ఎవరైనా సమస్యలతో వస్తే తనకు సాధ్యమైనంత వరకు పరిష్కరించే దిశగానే ఆయన అడుగులు వేస్తారు.కార్యాలయాలు చుట్టూ తిప్పించుకునే అలవాటు ఆయనకు లేదని ప్రతి ఒక్కరు అంటుంటారు.ఇటువంటి ఉన్నతమైన భావాలు కలిగిన అధికారి ప్రజల మధ్య ఉండటం ప్రజల మన్నలను పొందటం సంతోషించదగ్గ విషయం. అధికారి అంటే కేవలం బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ అధికారిగా ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా మానవత్వం,మంచి విలువలు కూడా ఉండాలనే విషయాన్ని తాన ఫలితాలే రుజువు చేసినారు.విపత్కర సమయంలో సమాజ సేవలో పాల్గొని ఆయన చేయూతనందించిన సంఘటనలు కూడా ఉన్నాయి.ఈ సందర్భంగా లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు మర్యాదపూర్వకంగా వారిని కలిసి సాలువాతో సత్కరించారు.ఇటువంటి ఉన్నతమైన భావాలు కలిగిన అధికారి ఉండటం చాలా సంతోషమని,చిన్నారుల అభివృద్ధి కోసం వారికి చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, వీఆర్వో వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బకింగ్ హామ్ కాలువ పునరుద్దరణపై
## పార్లమెంటులో మాగుంట ప్రశ్న..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,13**



రాష్ట్ర తూర్పు తీర ప్రాంతంలోని బకింగ్ హామ్ నౌకాయాన కాలువ పునరుద్దరించి పూర్తి వినియోగంలోకు తెచ్చుటకు సర్వేలు, కేటాయించిన నిధుల-ఖర్చు మరియు ఉన్న సదుపాయాల నవీకరణకు చేపట్టిన పనులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖామంత్రి సర్బానంద సోనోవాల్ సమాధానమిస్తూ పునరుద్ధరణలో బాగంగా బకింగ్ హామ్ నౌకాయాన కాలువను కాకినాడ నుండి పుదుచ్చేరి వరకు పూర్తి వినియోగంలోకి తెచ్చుటకు ప్రస్తుతం సవివర ప్రాజెక్ట్ నివేదిక, శోలింగనల్లూరు నుండి తిరువన్ మియూర్ వరకు దక్షిణ బకింగ్ హామ్ కాలువ అభివృద్ధి ప్రాజెక్ట్ ప్రతిపాదనలు తయారీతో పాటు మరియు తమిళనాడులో శోలింగనల్లూరు-కల్పక్కం మధ్య జలమార్గ అభివృద్ధికి ప్రాథమిక ఇంజనీరింగ్ పనులు మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో జరుగుచున్నాయని తెలిపారు.కాలక్రమేణా తుఫానులు మరియు వరదలు తాకిడితో కాలువకు సందులు - పగుళ్ళ ఏర్పడి పూడికతో నిండినదని, కట్టల మట్టంలో తేడాలు వచ్చాయని,లాకులన్నీ సిధిలమైనాయని,వంతెనలు శిధిలావస్థకు చేరాయని,వంతెనల ఎత్తు తక్కువని మరియు ఆక్రమణలు కూడా జరిగాయని తెలిపారు.ఈ కాలువకు సమాంతరంగా సమీపంలో రైలు-రోడ్డు రవాణా సౌకర్యాలు బాగా పెరగడంతో దీని ప్రాముఖ్యత తగ్గి, సాంకేతికంగానూ మరియు వాణిజ్యపరంగాను ఆచరణీయంగా లేదని తెలిపారు.ఈ కాలువ ఎక్కువ భాగాలు ఆక్రమణకు గురికావడంలో పనులు చేపట్టలేదని మరియు పునరుద్ధరణకు ఇంకా నిధులు కేటాయించలేదని కేంద్ర మంత్రి తెలిపారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై రెండో రోజు శిక్షణా కార్యక్రమం





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 13**

గ్రామ సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజై న మంగళవారం గ్రామాలలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పనితీరుపై అవగాహన కల్పించడం జరిగింది. మండలంలో ఘన వ్యర్ధాల నిర్వహణను మెరుగ్గా నిర్వహిస్తున్న ఆళ్ళమూడి మరియు కోనేటిపురం గ్రామపంచాయతీలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఆయా కేంద్రాలలో జరుగుతున్న వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని ఇతర గ్రామాల క్లాప్ మిత్రాలు పరిశీలించారు. ఈ విధానాన్ని అన్ని గ్రామాల వారు అలవర్చుకోవాలని ఎంపీపీ డి.వి.లలితకుమారి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.వి.లలిత కుమారి,జెడ్పిటిసి టి.ఉదయభాస్కరి, ఎంపీడీవో మరియు ఈవోపీఆర్డి టి.ఊహారాణి,పలు గ్రామాల సర్పంచులు,అందరూ పంచాయతీ కార్యదర్శులు,క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

## రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమము






**త్రిపురాంతకం పెన్ పవర్ ఆగస్టు 13**

త్రిపురాంతకం మండల పరిషత్ కార్యాలయం నందు జిపిడిపి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై మూడు రోజుల శిక్షణలో భాగంగా రెండవ రోజు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు,క్లాప్ సిబ్బంది, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు జరిగినది. గ్రామపంచాయతీలో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమ వుతుందని ఎంపిడిఒ వరప్రసాద్ పేర్కొన్నారు.గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు-2024-2025 సంబంధించిన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా ఎంపిడిఒ వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు, గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించు కోవాలని తెలిపారు. జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్) ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు. తదుపరి ఇఒపిఆర్డి ఎన్. మురళీమోహన్ జిపిడిపిలో సర్పంచులు, కార్యదర్శులు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వర ప్రసాద్, మరియు మండల విస్తరణ అధికారి మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు చూపు కావలి వైపు- 100 అడుగుల ఎత్తులో రెపరెపలాడనున్న మువ్వన్నెల జెండా

## కావలి పట్టణానికి ఒక గుర్తింపు కోసం కావలి శాసనసభ్యులు కావ్య కృషి- సొంత నిధులతో పనులు చేపట్టిన ఎమ్మెల్యే






**కావలి పెన్ పవర్ ఆగస్టు 13**

కావలి పట్టణంలో స్థానిక ఏ. ఎం బేకరీ మరియు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర జాతీయ భావం పెంపొందేలా జాతీయ జెండాతో పాటు మహనీయుల ఫోటో గ్యాలరీ 100 అడుగుల ఎత్తులో కావలి పట్టణంలో నెలకొల్పబోతున్న జాతీయ జెండా వైపు రాష్ట్ర ప్రజల తో పాటు కావలి నియోజకవర్గ ప్రజలతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. కావలి పట్టణంలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా స్థూపాన్ని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి నెలకొల్పుతున్నారు. ఆగష్టు 15వ తేదిన ఈ జెండాను ఆవిష్కరించనున్నారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పర్యవేక్షణలో, సొంత నిధులతో పనులు జరుగుతున్నాయి. ఎక్కడ నలుగురు వ్యక్తులు గుమికూడిన ఎక్కడ మాట్లాడినా ఇప్పుడు అదే చర్చగా మారింది. కావలి పట్టణానికి ఒక గుర్తింపు తీసుకురావడానికి, విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందేలా ఈ స్థూపాన్ని నిర్మిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రదేశాన్ని సందర్శించేలా ఐ లవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, జాతిపిత మహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లాకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, గాన గంధర్వుడు ఎస్పి బాల సుబ్రహ్మణ్యం, జాతీయగీతం రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్, మా తెలుగుతల్లి గేయ రచయిత శంకరం బాడి సుందరాచారి, వందేమాతరం గీతం రచయిత బకిమ్ చంద్ర చటర్జీ, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతీయ జెండా రూప కర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పీవి నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతి రావు పూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మథర్ థెరిస్సా, ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి చేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు, భారత దేశ నాల్గవ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి ఫొటోలతో పాటు, కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు బత్తిన రామకృష్ణారెడ్డి, ఎల్లంపల్లి పెంచలయ్య, జి. సుబ్బులు నాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాది రెడ్డి, పాతళ్లపల్లి వెంగలరావు, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్ రావు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫోటోలను, కావలి ప్రముఖులైన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ సినీ నటులు రాజనాల కాలేశ్వర రావు, తదితర ఫొటోలతో గ్యాలరీ ఏర్పాటు చేశారు. జాతీయ జెండా ఏర్పాటు చేసే ప్రదేశంలో మంత్రి నారా లోకేష్ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమృత్ పథకం పైలాన్ స్థాపించగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని రాత్రికి రాత్రి ధ్వంసం చేయడం జరిగింది. కూల్చిన చోటనే నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈ జాతీయ జెండా స్థూపాన్ని నిర్మించాడానికి పూనుకున్నారు. వాటర్ ఫాల్, కలర్ ఫుల్ లైటింగ్, సిట్టింగ్ పాయింట్ లతో కావలి కి ఒక ఐకానిక్ స్థలంగా నిలవబోతుండటంతో కావలి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 13**



బైక్ అదుపుతప్పి ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి సుమారు 11: 30 నిమిషాలకు ప్రాంతంలో బొంతవారి పాలెం గ్రామ సమీపంలో జరిగింది . పోలీసులు తెలిపిన వివరాల మేరకు కందుకూరు కోటారెడ్డి నగర్ కి చెందిన ముల్లూరి పృథ్వి చంద్ర(27 )సంవత్సరాలు, సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇతను తన బైక్ మీద కందుకూరు నుండి అత్తింటి వారిపాలెం పోలేరమ్మ తిరునాళ్లకు వెళ్తుండగా %తత% హెరిటేజ్ డైరీ దగ్గర మలుపు వద్దకు వచ్చేసరికి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి రోడ్డు మార్జిన్ దిగి మళ్లీ మెయిన్ రోడ్డు మీదకు ఎక్కే సమయంలో బైక్ అదుపుతప్పింది. ఈ సంఘటనలో పృథ్వి చంద్ర మరియు అతని వెనక కూర్చుని ఉన్న వెంకట రాంభూపాల్ చౌదరి ఇద్దరికీ తలలకు రక్త గాయాలయ్యాయి . పృథ్వి చంద్ర తలకు తగిలిన గాయం పెద్దది కావడం వల్ల మరణించినట్లు తెలిపారు. పృథ్వి చంద్ర తండ్రి ముల్లూరి మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృత దేహాన్న శవపరీక్ష నిమిత్తం కందుకూరు ఏరియా ఆసుపత్రికి తరలించామని చెప్పారు.

## రెడ్ బుక్ తెరిస్తే వైస్సీపీ నేతలు పలాయన మంత్రం జపించాలి

**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 13**



యువ నాయకుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ రూపొందించిన రెడ్ బుక్ ఓపెన్ చేస్తే,గత వైసిపి ప్రభుత్వ పాలనలో నేరాలు-ఘోరాలు చేసిన వైసీపీ నేతలు రాష్ట్ర సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాలకు ఫలాయన మంత్రం జపించాలని గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమర్తాు అనురాధ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి జోగి రమేష్ నారా చంద్రబాబు నాయుడు ఇంటిపై దౌర్జన్యకాండ సృష్టించినప్పుడు గుర్తుకు రాలేదా, అగ్రిగోల్డ్ భూములు వ్యవహారంలో జోగి రమేష్ మర్చిపోయినట్టు ఉన్నారని ఆమె ఎద్దేవా చేశారు. త్వరలో జోగి రమేష్ చేసిన అన్యాయాలు, అక్రమాలను అధికారులు తేటతెల్లం చేస్తారని అనురాధ పేర్కొన్నారు. అప్పుడు వైసీపీ నేతల బండారం బట్టబయలవుతుందన్నారు.

## ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

**– ప్రభుత్వం సదవకాశం**

**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 13**

విద్యుత్ వినియోగదారులు, వారి వారి విద్యుత్ బిల్లులను ఫోన్పే ద్వారా చెల్లించుకోవచ్చునని మంగళవారం ఉత్తర్వులను విడుదల చేస్తూ సదవకాశాన్ని కల్పించింది. ఇటీవల విద్యుత్ బిల్లులు చెల్లింపులకు నూతన యాప్ ను విడుదల చేయటంతో దాని ద్వారా వినియోగదారులను బిల్లులు చెల్లించుకోవడంలో పలు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ప్రభుత్వం గతంలో మాదిరిగా, ఫోన్ పే గూగుల్ పే ల ద్వారా బిల్లులు చెల్లించుకునే వీలు కల్పించడం జరిగింది. ఈ అవకాశాన్ని వినియోగదారుల వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో హై వేన్డ్ విద్యార్థులు




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 13**

కర్లపాలెం హై వేండ్ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభను చాటి 7వ ఆంధ్ర ప్రదేశ్ జిల్లాల సబ్ జూనియర్ పోటీలలో కె. హేమ భాగ్య శ్రీ 9వ తరగతి ఏం. నర సింహా రెడ్డి 9వ కె. శివ అంజి రెడ్డి 9వ తరగతి ఆర్. చరణ్ సుందర్ 8వ తరగతి10/8/2024 నుండి 11/8/2024 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) కోట చిత్తూరు జిల్లాలో జరిగిన షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచారు (హై వెండ్ హై స్కూల్ విద్యార్థులు ) ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంసిస్తూ పాఠశాల చైర్మన్ ఉదయ చంద్ర రావు గారు ఉపన్యసించారు. పాఠశాల డైరెక్టర్ చాందిని గారు మరియు మేనేజింగ్ డైరెక్టర్ మహేంద్ర గారు పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఈ టీ గోపిరాజు, ఇంచార్జి లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

## వడ్రంగి పనిచేసే వ్యక్తికి తీవ్ర గాయాలు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 13**



పామూరు మండలం రజే సాహెబ్ పేట గ్రామం నందు వేలంగి వెంగయ్య వయసు 40 సంవత్సరాలు మంగళవారం సాయంత్రం మిషన్ పై పనిచేస్తుండగా చెయ్యి జారి అతని ఎడమ పక్క గుండెలపై పడింది అది మొత్తం గుండెల దగ్గర నుండి భుజం వరకు తీవ్ర గాయం అయ్యింది వెంటనే వెంగయ్య భార్య భాగ్యమ్మ 108 కు సమాచారం ఇవ్వగా పామూరు నుండి 108 సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితునికి తక్షణమే వైద్య సహాయం అందించి అతనిని 108 వాహనములో కందుకూరు లోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. 108 సిబ్బంది ఈఎంటి హరిబాబు, పైలట్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## నూతన తాసిల్దారుగా జె. రమణారావును మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 13**

పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం తాసిల్దార్ జె. రమణారావును మర్యాదపూర్వకంగా కలిసినా తెలుగుదేశం పార్టీ నాయకులు. అనంతరం వారికి ఓకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూవ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి రామారావు, మోరబోయిన హుస్సేన్ రావు, దేవవరపు మాలాద్రి, ఖజా రహమతుల్లా, మన్నెం రమణయ్య, నీరు కట్టు నాయబ్ రసూల్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొమరోలు మండలంలో 16వ తేదీ నుంచి రెవెన్యూ గ్రామసభలు

***జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహణ.***

***రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సువర్ణ అవకాశం***

***రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం.***

***ఈనెల 16 నుంచి వచ్చే నెల 28 వరకు 35 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ.***

***రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున నాయుడు విజ్ఞప్తి.***

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 13**



జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు మండలంలోని 35 రెవెన్యూ గ్రామాలలో ఈనెల 16వ తేదీ నుంచి రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లుగా కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున నాయుడు ఒక ప్రకటనలతో తెలిపారు. రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు రెవెన్యూ గ్రామ సభలను నిర్వహించవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. కొమరోలు మండలంలోని 35 రెవెన్యూ గ్రామాలలో అధిక సర్వే నెంబర్లు, ఎక్కువ మంది రైతులు ఉన్న రెవెన్యూ గ్రామాలలో రెండు రోజుల చొప్పున, మిగిలిన రెవెన్యూ గ్రామాలలో ఒకరోజు చొప్పున రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, అలాగే రెండవ రోజు కూడా గ్రామసభలు జరిగే రెవెన్యూ గ్రామాలలో రెండవ దశ గ్రామసభలు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ గ్రామ సభలను ఆయా గ్రామాలలోని గ్రామ సచివాలయాల్లో లేదా గ్రామ సచివాలయాల భవనాలు లేని గ్రామాలలో ఆ గ్రామంలోని పాఠశాలల్లో నిర్వహిస్తామన్నారు. ఈనెల 16 ,19 తేదీలలో అల్లినగరం రెవెన్యూ గ్రామంలో ,20వ తేదీ న సురవారిపల్లె ,రామవారిపల్లె, బెడుసుపల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లుగా ఆయన తెలిపారు. 21వ తేదీ బాదినేనిపల్లి ,22వ తేదీ కిష్టం పల్లె, లింగారెడ్డి పల్లె ,23వ తేదీ మొట్టుపల్లె ,24,26 తేదీలలో రెడ్డి చర్ల రెవెన్యూ గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు .27 ,28 జిల్లాలో ఎడమకల్లు ,29,30 తేదీలలో రాజుపాలెం, 31 న వెన్నంపల్లి ,సెప్టెంబరు రెండవ తేదీన జి మురాయి పల్లె ,3వ తేదీన నల్లగుంట్ల ,4వ తేదీన దద్దవాడ, 5న అలసందలపల్లె ,7వ తేదీ అక్క పల్లె, 9వ తేదీ పుల్లారెడ్డి పల్లె రెవెన్యూ గ్రామాలలో సభలు నిర్వహిస్తారని ఆయన వివరించారు. 10వ తేదీన చింతల పల్లె ,11 ,12 తేదీలలో కొమరోలు1, 13 ,16 తేదీలలో కొమరోలు2, 17 ,18 19 తేదీలలో కొమరోలు3. రెవెన్యూ గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. 20,21 తేదీలలో బ్రాహ్మణపల్లి, 24న తాటిచెర్ల, 25నముత్తరాసు పల్లి, 26న హస నాపురం ,27,28 తేదీలలో నాగిరెడ్డి పల్లె రెవెన్యూ గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. కావున ఆయా గ్రామాలలోని రైతులు, ప్రజలు తమ ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో అందజేసి వాటి పరిష్కారానికి సహకరించాలని తాసిల్దార్ మల్లికార్జున నాయుడు విజ్ఞప్తి చేశారు.

## పొదిలిలో వీరిశెట్టి విద్యార్థుల స్థిరంగా ప్రదర్శన

**పాల్గొన్న తహసిల్దార్, పోలీసు సిఐ, ఎండిఓ**

**బెల్లంకొండ అధినేతలను అభినందించిన అధికారులు, ప్రముఖులు**

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 13**



పొదిలిలో మంగళవారం సాయంత్రం వీరిశెట్టి కళాశాల విద్యార్థుల స్థిరంగా ప్రదర్శన జరిగింది బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలైన బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి, మద్దుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఎంతో అట్టహాసంగా నిర్వహించారు స్థానిక మార్కాపురం అడ్డరోడ్డు నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన మండల పరిషత్ కార్యాలయం వరకు సాగింది విద్యార్థులు జాతీయ పతాకాలను చేతభూని, దేశ సమైక్యతను పెంచే నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు ఈ ప్రదర్శనలో ముఖ్య అతిధులుగా మండల తహసిల్దార్ ఎంబి కృష్ణారెడ్డి, పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లికార్జున రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీకృష్ణ, స్థానిక ఉడుముల హాస్పటల్ కు చెందిన డాక్టర్ జీవన్ రెడ్డి తదితరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులైన తహసిల్దార్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎండిఓ తదితరులు మాట్లాడుతూ భారతదేశ ప్రతిష్టను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ గట్టి కృషి చేయాలి అన్నారు దేశ సమగ్రత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని, అందుకు నిదర్శనంగా జాతీయ మువ్వన్నెల జెండా ప్రతి ఇంటి పై ఎగిరే విధంగా చూడాలని వారు కోరారు భారత సార్వభౌమత్వాన్ని పెంపొందించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కృషి ఎంతైనా ప్రశంసనీయమని వారు కొనియాడారు మండల పరిషత్ కార్యాలయంలోని జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వీరిశెట్టి కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, డైరెక్టర్ కృష్ణంరాజు బిజెపి నాయకులు సిహెచ్ శ్రీనివాసులు, ఎం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న కుటుంబానికి మేము సైతం చేయూత..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,13.**



ఒంగోలులోని సుజాతనగర్ 10వ వీధిలో లో నివసిస్తున్న నాగేశ్వరరావు అనే వ్యక్తికి మేము సైతం ఆధ్వర్యంలో ఎస్ ఎల్ జి గ్రూప్ అధినేత మల్లిడి వీర రాఘవరెడ్డి సహకారంతో నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది.మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగేశ్వరావు అనే వ్యక్తికి నాలుగు సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చి ఇంట్లోనే ఉంటున్నాడు.అతని భార్య నాలుగు ఇళ్లల్లో పాచి పని చేస్తూ భర్తను చూసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది.గవర్నమెంట్ ద్వారా వచ్చే పెన్షన్ మందులకే సరిపోతున్నాయి.తినడానికి కూడా ఒక్కొక్కసారి ఇబ్బంది పడుతున్నామని మా దృష్టికి రాగా మేము వెంటనే కొంతమంది దాతలను సంప్రదించగా బండారు వెంకటరమణ ద్వారా రాజమండ్రి వాస్తవ్యులు ఎస్ ఎల్ జి గ్రూప్ అధినేత మల్లిడి వీర రాఘవరెడ్డి స్పందించి నిత్య అవసర సరుకులు మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ జి గ్రూప్ సభ్యులు జయరాం, కిషోర్, లెక్చరర్ రఘునాథ్, భూపతి రమేష్, యాదల సుధీర్, బైక్ మెకానిక్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ సురేష్




**పెన్ పవర్ పామూరు ఆగస్టు 13**

మండల ఎంపీడీవో గా సురేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 లో భాగంగా గుంటూరు జిల్లాకు బదిలీ మాచవరం ఎంపీడీవో పనిచేశారు . ఎన్నికల అనంతరం మరలా ప్రకాశం జిల్లా పామూరు మండలం ఎంపీడీవో కేటాయించారు అని వారు అన్నారు. అనంతరం పామూరు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పూలగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 13**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ' జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఒంగోలు ఆదేశముల మేరకు మండల న్యాయ సేవాధికారి సంస్థ గిద్దలూరు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ గిద్దలూరు పట్టణంలోని పిఆర్ కాలనీ నందుగల బాలసదనమును సందర్శించారు. 14 మంది బాలబాలికలు అందులో నివసిస్తున్నారు. వారికి క్రమశిక్షణ గురించి గుడ్ బ్యాడ్ టచ్ గురించి సమాజంలోని దుర్బలత్వాన్ని గురించి వివరించారు రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన హక్కులు ఉన్నాయని 14 సంవత్సరములోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని 'అలాగే విద్యా హక్కు చట్టం గురించి ' లీగల్ సర్వీసెస్ అథారిటీ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంట మనిషి వి పార్వతి బాయి హౌస్ కీపర్ వై సుబ్బరత్నమ్మ డి అనంతలక్ష్మి హెల్పర్ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 14 మంది బాల బాలికలు పాల్గొన్నారు.


On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పాడి రైతులెవరు వైకాపా తప్పుడు

# ప్రచారాల ఉచ్చులో పడొద్దు

## మానుకొండవారిపాలెంలో సంగం డెయిరీ పాడి రైతులకు బోనస్ పంపిణీ

## పాల ఉత్పత్తిదారులకు రూ.8.64 లక్షలు పంపిణీ చేసిన : మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 13:**
రాష్ట్రంలో పాడిరైతులు ఎవరూ విపక్ష వైకాపా చేస్తోన్న తప్పుడు ప్రచారాల ఉచ్చులో పడొద్దని విజ్ఞప్తి చేశారు వ్యవసాయశాఖ మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. పాడిరైతులను అన్ని విధాల ప్రోత్సహించాలి, వారికి అదనపు ఆదాయాలు అందించి ఆలంబనగా నిలవాలన్నదే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అని స్పష్టం చేశారాయన. ఆ దిశగా పాల ఉత్పత్తికి సరైన గిట్టుబాటు ధర, మార్కెట్ సదుపాయం కల్పించేందుకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. మంగళవారం చిలకలూరిపేట 11వ వార్డు పరిధిలోని మానుకొండవారిపాలెంలో సంగం డెయిరీ పాడి రైతులకు ప్రోత్సాహకాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని పాడి రైతులకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. పాల ఉత్పత్తిదారులకు రూ.8.64 లక్షలు పంపిణీ చేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీద, ధూళిపాళ్ల నరేంద్ర మీద కక్షతో వైకాపా ప్రభుత్వం హయాంలో సంగం డెయిరీని ఎన్నివిధాలుగా ఇబ్బంది పెట్టాలని చూశారో అంతా గమనించారన్నారు. ఎన్నో ఏళ్లుగా రైతుల్లో నింపిన విశ్వాసం కారణంగానే వాటన్నింటినీ తట్టుకుని ఈరోజు మళ్లీ ఇలా సగౌరవంగా తలెత్తుకుని నిలబడడం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత పాలకులు రాష్ట్ర పాడిపరిశ్రమ మొత్తాన్ని అమూల్‌కు కట్టబెట్టాలని చూసినా సంగం డెయిరీని కాపాడిన నాయకుడు, ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర అని



అభినందించారు. అటువంటి దుర్మార్గపు పాలన సాగించారు కాబట్టే ప్రజలు వైకాపాను 151 నుంచి 11కి పడేశారని స్వాతంత్ర్య భారతంలోనే అత్యధిక మెజార్టీలతో కూటమిని గెలిపించారన్నారు ప్రత్తిపాటి. ఇక అంతా వైకాపా పీడకలను మరిచిపోయిన సంగం డెయిరీని మరింత విస్తరణ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ని పాలు ఉత్పత్తి చేసినా కొనుగోలు చేస్తున్న వ్యవస్థ ఉన్నందున రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాల దిగుబడి పెంచేందుకు ఊరూరా గడ్డిక్షేత్రాలు ప్రారంభించాలని ఇటీవలే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయాన్ని కూడా అంతా గుర్తుంచుకోవాలన్నారు. అందుకోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆర్థికసాయం కూడా లభిస్తుందని ఆ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రత్తిపాటి. చంద్రబాబు వస్తే పింఛన్లు ఆగిపోతాయని, సంక్షేమ పథకాలు అందవని వైకాపా చేసి తప్పుడు ప్రచారాలు ఎలా తేలిపోతున్నాయో కూడా అంతా గమనించాలన్నారు. చెప్పినట్లు ఇంటింటికీ రూ.4వేల పింఛను, డీఎస్సీ ప్రకటన కసరత్తు, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయడమే కాదు ఈ నెల 15 నుంచే అన్న క్యాంటీన్లను కూడా అందుబాటులోకి ప్రారంభించనున్నామన్నారు. వీటన్నింటి ద్వారా ప్రజల అవసరాలు, సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి అంటే ఎలా ఉంటుందో ముఖ్యమంత్రి చంద్రబాబు అందరి కళ్లకు కడుతున్నారన్నారు ప్రత్తిపాటి. తెదేపా ప్రభుత్వం రాగానే చిలకలూరిపేటలో కాల్వల శుభ్రం, దోమెల బెడద లేకుండా ఫాగింగ్, మంచినీటి సమస్య పరిష్కారానికి, దీపాల ఏర్పాటుకు రూ.90 లక్షల నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మానుకొండవారిపాలెంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ పడిపోయే దశలో ఉందని స్థానికుల చెప్పారని, తక్షణమే ఆ పథకాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దాని నిర్మాణం పూర్తిచేస్తే ఒకరోజు అటో ఇటో నిధులు విడుదల చేస్తారన్నారు. త్వరితగతిన పాత ట్యాంక్ కూల్చివేసి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు.

---

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనవలసిందిగా మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ని ఆహ్వానించిన

## మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 13**
ఆగస్టు15 వ తేదిన 78 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పురపాలక సంఘం నందు జరగబోవు వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వలసిందిగా మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ని చిలకలూరిపేట పురపాలక సంఘ చైర్మన్ రఫాని మరియు కౌన్సిల్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటీ పుల్లారావు మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో సత్కరించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు గంగ శ్రీనివాసరావు, పాములపాటీ శివ కుమారి,జాలాది సుబ్బారావు, వైసిపి కౌన్సిల్ సభ్యులు వలేటి వెంకటేశ్వరరావు,నాయబ్ సైదాబి, వడితే కోట నాయక్, విల్సన్ మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

## నాగబైరు హర్ష బౌతికాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి..



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 13**
పట్టణంలోని, పండరీపురం, 36వ వార్డు కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 36వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగబైరు సుబ్బాయమ్మ మనవడు నాగబైరు హర్ష వయస్సు (24) సంవత్సరాలు, మరణించడం జరిగింది, వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .మాజీ జిడిసీఐసీఐ బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు తదితర పార్టీ నాయకులు.

## నూతన ఎంపీడీవో బి .సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 13**
పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఎంపీడీవో బి . సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసినా తెలుగుదేశం పార్టీ నాయకులు. అనంతరం టిడిపి మండల నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూవ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి రామారావు, మోరబోయిన హుస్సేన్ రావు, దేవవరపు మాలాద్రి, ఖజా రహమతుల్లా, మన్నెం రమణయ్య, నీరు కట్టే నాయబ్ రసూల్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్డీఏ కూటమి నాయకులు భాగస్వామ్యం కావాలి

### టిడిపి మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 13**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించే 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి పంచాయతీలో గల ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులు నాయకులు భాగస్వామ్యం కావాలని గూడెం కొత్త వీధి మండల టిడిపి అధ్యక్షులు ముక్కలి రమేష్ కోరారు. మంగళవారం ఆయన మీడియాకు పంపిన ఓ లేఖలో ఈ విధంగా పేర్కొంటూ మండలంలో గల వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, ప్రతి పంచాయతీ కార్యాలయాల్లో జరుగు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎన్డిఏ కూటమి ప్రజాప్రతినిధులకు, నాయకులకు సంబంధిత శాఖ అధికారులు తెలియజేసి భాగస్వామ్యం చేయాలని అధికారులను కోరారు.

---

## జాతీయస్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే పోటీల్లో సత్తా చాటిన ఓవరాల్ ఛాంపియన్ -న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 13:**
విజయవాడ సాయి సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ వెంకట్ ఆధ్వర్యంలో చెన్నుపాటి రామలింగయ్య మునిసిపల్ కార్పోరేషన్ ఇండోర్ స్టేడియంలో జాతీయస్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే పోటీలు జరిగినవి. ఈ పోటీల్లో ముఖ్య అతిథులుగా నేలబండ్ల బాల,( ఫ్లోర్ లీడర్ 23 వ డివిజన్ కార్పొరేటర్) మద్దుల వెంకట కోటయ్య ( అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ సెక్రటరి) పాల్గొన్నారు మన చిలకలూరిపేట నుండి సి.ఆర్ క్లబ్ నందు నడుపబడుతున్న న్యూ షావోలిన్ కుంగూ అకాడమీ విద్యార్థులు మరియు పోలిరెడ్డిపాలెం బ్రాంచి విద్యార్థులు పాల్గొని తమ సత్తా చాటారు. సి.ఆర్. క్లబ్ అకాడమీ నుండి 20 మంది విద్యార్థులు, పోలిరెడ్డిపాలెం బ్రాంచి నుండి 5 మంది విద్యార్థులు వివిధ కేటగిరిల్లో బంగారు, రజత పతకాలు సాధించారు. బ్రౌన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో సయ్యద్ మహమ్మద్ తన్వీర్ ఓవరార్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నమెంటులో మన చిలకలూరిపేట నుండి కటా విభాగంలో 18 బంగారు పతకాలు, 5 రజత పతకాలు, 2 కాంస్య పతకాలు సాధించారు.బంగారు పతకాలు సాధించిన వారిలో పవన్ కుమార్, ఎస్తేరు రాణి, పూజిత, శ్రీవత్సవ్, గౌరి, తాహీర్, తేజ తదితరులు వున్నారు. రజత పతకాలు సాధించిన వారిలో మోవాక్, రిత్విక, పమైలా, గౌతమ్, హమీద్ బాషా కలరుజ ఈరోజు సి.ఆర్. క్లబ్‌లో విజేతలైన విద్యార్థులకు అభినందన సభ కార్యాక్రమం ఏర్పాటు చేసినారు. మాస్టర్ బత్తుల విక్రమ్ మాట్లాడుతూ మేము గతంలోనే జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ఎంతోమంది విద్యార్థులను విజేతలుగా నిలబెట్టామని, గత ఎనిమిది సంవత్సరాలుగా ఇదే సి.ఆర్ క్లబ్ ప్రాంగణంలో మార్నర్ ఆర్ట్స్ ఆత్మరక్షణకు సంబంధించిన విద్యను ఎంతోమంది. విద్యార్థులకు ఉచితంగా శిక్షణనిస్తూ తీర్చిదిద్దామని తెలియజేశారు. అలాగే ప్రస్తుత పరిస్థితులలో ఆడపిల్లలు, మహిళల మీద జరుగుతున్నటువంటి దాడులను ప్రతిఘటించాలంటే మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ లాంటి విద్యలను తప్పనిసరిగా పిల్లలకు నేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. మరియు సి.ఆర్. క్లబ్ న్యూ షావోలిన్ కుంగ్ ఫు అకాడమీ వారు యిస్తున్న ఆత్మరక్షణ శిక్షణను గురించి తల్లిదండ్రులు తెలుసుకొని తమ పిల్లలకు నేర్పించవలసినదిగా కోరారు. ప్రతిరోజు ఉదయం 6-7 గంటల వరకు స్థానిక సి.ఆర్ క్లబ్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు క్లబ్ లోని పెద్దలు సాదినేని హనుమంతరావు, నర్రా కాళిదాసు, తనుబొద్ది హరిబాబురెడ్డి, మోదరన్ మహేష్, డా.లావు సతీష్, డా. వంశీకృష్ణ మక్కెన, స్వర్ణ శ్రీనివాస్ విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు. వీరు ఏ కార్యక్రమం చేసినా వారికి తమ సహాయ సహకారాలు వుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ యస్.కె.దరియావరి, మాస్టర్ యడ్ల సురేష్, పాలపాటి నాగరాజు, కొర్రపాటి రాంబాబు, ఇన్స్ట్రక్టర్స్ యస్.కె. రబ్బాని, యం.దుర్గా ప్రసాద్, కె.రాహుల్, బ్లాక్ బెల్టర్స్ సాకేత్, సుధీర్, ఖమ్మద్దీన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

---

## బీసీలపై జగన్‌ది కపట ప్రేమ...

### బీసీలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించేలా కూటమి ప్రభుత్వం చర్యలు

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 13**
బీసీలపై జగన్ ది కపట ప్రేమని, బీసీలపై ప్రేమను జగన్ ప్రచారానికే పరిమితం చేస్తే, కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పలు పథకాలు చేపట్టనున్నదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా... సొంత కాళ్లపై నిలబడేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని వెల్లడించారు. .

**జగన్ పాలనలో బీసీలకు రక్షణ కరువైంది...:** మాట్లాడితే నా బీసీలు అంటూ ఊదరగొట్టే జగన్.. ఆ వర్గాలకు చేసిందేమీ లేదని బాలాజి విమర్శించారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారని వెల్లడించారు. అందుకే గత ఎన్నికల్లో జగన్ వ్యతిరేకంగా బీసీలు ఏకమై కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు.జగన్ సర్కారులో బీసీలకు రక్షణ లేదని.. ఎంతో మంది బీసీలపై దాడులు, హత్యలు జరిగాయని పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్?ను నిర్వీర్యం చేశారని.. తద్వారా అనేక మంది విద్యార్థులు విదేశీ విద్యను కోల్పోయారని వెల్లడించారు. జగన్ క్యాబినెట్?లో బీసీ మంత్రులు కీలు బొమ్మలుగా మారారని, రాజకీయ లబ్ధి కోసం జగన్ ఆడిన డ్రామాలకు బీసీలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.

**బీసీల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట**
అటు బీసీలకు నైపుణ్య శిక్షణ... ఇటు స్వయం ఉపాధి కల్పించడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని. వివిధ పథకాల ద్వారా శిక్షణ ఇప్పించడంతోపాటు... వడ్డీలేని రుణాలు లేదా రాయితీతో కూడిన రుణాలు ఇప్పించటానికి ప్రయత్నిస్తుందన్నారు. గతంలో నిలిచిన ఆదరణ పథకాన్ని తిరిగి పునరుద్ధరించే దిశగా ప్రయత్నిస్తుందన్నారు. దీంతో పాటు కేంద్ర పథకాలకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ... బీసీ కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు గాను బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లించాటానికి నిర్ణయించిందన్నారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని వెల్లడించారు.

# తెలుగుదేశం పార్టీకి... అతడే ఒక సైన్యం...

**ఇంచుమించు రెండు దశాబ్దా లుగా టిడిపికి ఎన లేని సేవ -ప్రచారాలను ఆర్భాటాల్లోనూ కనిపించని నిరాడంబరత**

**తెలుగుదేశం పార్టీ ఘన విజ యంలో కీలక పాత్ర**

**ఎన్నో కష్ట నష్టాల కోర్చి, పలు ఇబ్బందులను ఎదుర్కొని టిడి పి ని విజయతీరాలకు చేర్చిన వీర విధేయుడతను**

**టిడిపి అధిష్టానం గుర్తిస్తే బా గుంటుందని పలువురు మేధా వుల అభిప్రాయం**





**చీరాల, ఆగస్టు13,పెన్ పవర్**

అధికారంలో ఉన్న పార్టీకి అండ గా ప్రతిఒక్కరూ, మేమున్నాం.., అంతా మేమే అంటూ..., మేక పోతు గాంభీర్యాలు ప్రదర్శిస్తూ, హడావుడి చేస్తుంటారు. అప్ప టి వరకు ఏమి పట్టించు కోని నాయకులు కూడా, ఖద్దరు చొ క్కాలు వేసుకొని కొందరు, వైట్ అండ్ వైట్ ధరించి మరి కొంద రు, తామేదో ఉద్ధరించినట్లుగా, ఫోజులు కొడుతుంటారు. ఎవ రు.., ఎలాంటి వారో.., అవగా హన ఉన్న గెలిచిన నేతలు అయితే, ఫరవాలేదు.కానీ గుడ్డిగా డాంబికాలు పోయేవారిని, భజన చేసే వారిని, ఏ ఎండకాగొడుగు పట్టే వారిని నమ్మి, నిజాయితీగా కష్టపడినవారిని గుర్తించని నేతలెందరో, భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సినపరిస్థితు లు ఎదుర్కొన్న సందర్భాలు అనేకం. పార్టీ పట్ల నిజమైన అభిమానం ఉన్న వారు,ప్రచారఆర్భాటాలు లేకుం డా, తమ పని తాము మనసు పెట్టి, అంకితభావంతో చేసుకుం టూ వెళుతుంటారు.పార్టీని గెలి పించడంలో కీలక పాత్ర పోషిం చినా, గొప్పలకు పోకుండా గుం భనంగా ఉంటారు.ఎన్నో కష్ట న ష్టాల కోర్చి,పలు ఇబ్బందులను ఎదుర్కొని, పార్టీని విజయతీరా లకు చేర్చే వీర విధేయులను వేళ్ళ మీద లెక్కించవచ్చు. చీరాల నియోజకవర్గ పరిధిలో, తెలుగుదేశం పార్టీ ని గెలిపించేందుకు, ప్రచార ఆర్భాటాలకు పోకుండా, పార్టీని గెలిపించడమే లక్ష్యంగా, కృషి చేసిన అరుదైన వీర విధేయులలో, దేవాంగపురికి చెందిన సిద్ధి వెంకట బుచ్చేశ్వ రరావు మొదటి వరుసలో నిలుస్తారనడంలో, ఏమాత్రం అతిశయోక్తి లేదు.

**రెండు దశాబ్దాలుగా తెలుగు దేశం పార్టీకి ఎనలేని సేవ...:** సుమారు రెండు దశాబ్దాలుగా, తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించడమే కాకుం డా, చేనేతలపరంగా అత్యధిక ఓట్లను తెలుగుదేశం పార్టీకి వచ్చేలా చేస్తున్న కృషి అమో ఘం.2024 ఎన్నికలలో చేనేత సామాజికవర్గం అధికంగా ఉన్న ప్రాంతాలలో, ప్రత్యేకించి దేవాం గపురిలో టిడిపి గెలుపుకు కీల కపాత్ర పోషించిన ఘనత,ఖచ్చి తంగా సిద్ధి వెంకట బుచ్చేశ్వర రావుదే. ఎన్నికల సమయంలో, ఉద్దేశ్యపూర్వకంగా అప్పటి అ ధికార పార్టీ ఒత్తిడితో, అధికారు లు ఇబ్బందులకు గురి చేసినా, మనోధైర్యాన్ని కోల్పోకుండా, మొక్కవోని దీక్షతో టిడిపిని గెలిపించారు.

**దేవాంగపురిలో గెలిపించడ మంటే.., చరిత్ర సృష్టించినట్లే...:** మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పం చులు తదితర కీలక నేతలు, వైసీపీకి మద్దతుగా నిలిచినా, వారికి దీటుగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే కాకుండా, విజయ తీరాలవైపు నడిపి, సిద్ధి వెంకట బుచ్చేశ్వర రావు తన సత్తా ఏంటో నిరూ పించుకున్నారు. నామమాత్రంగా తప్పనిసరి పరిస్థితిలో వార్డు మెంబర్ గాను, తన సతీమణిని ఎంపీటీసీగాను పదవులు నిర్వహించడమే కాకుండా, టీడీపీ దేవాంగపురి గ్రామపంచాయతీ అధ్యక్షునిగా, పార్టీని పటిష్టపరచటంలో కీలక పాత్ర పోషించి రాజకీయ విమ ర్శకులతో సైతం, సెహ..భాష్.. బుచ్చేశ్వరరావు అనిపించుకున్నారు.

**ప్రచార ఆర్భాటాలు లేకుండా సామాజిక సేవల నిర్వహణ...:** ప్రచార ఆర్భాటాలు లేకుండా, లెక్కలేని సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహించిన మంచి మనసు ఉన్న యువనేత సిద్ధి వెంకట బుచ్చేశ్వరరావు. ప్రత్యే కించి విద్యాపరమైన అంశాల లో, చేయూతను అందించేందు కు, ఎల్లవేళలా ముందుంటారు. దేవాంగపురి నుండి పందిళ్ల పల్లి వరకు మాస్టర్ వీవర్స్ కు అధ్యక్షునిగా ఉన్నా, అటు ప్రజా సేవా కార్యక్రమాలలోనూ, ఇటు పార్టీ పరంగానూ, నిరాడంబర తకు నిదర్శనంగా, అంకిత భా వంతో సేవలందించటంలో, అ తనికి అతనే సాటి. అతడే..., ఒక సైన్యం...., మహా మహు లను మట్టి కరిపించగలిగిన మనోధైర్యం.

**టిడిపి అధిష్టానం గుర్తించి, గౌరవిస్తే బాగుంటుంది...:** కష్టనష్టాలకోర్చి, పార్టీయే ప్రా ణంగా భావించి.., పార్టీని గెలిపించడమే లక్ష్యంగా, కృషి చేసే యువనేత సిద్ధి వెంకట బుచ్చేశ్వర రావు లాంటి వారిని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి, సముచితమైన పదవి ని ఇచ్చి గౌరవిస్తే బాగుంటుంద ని, తద్వారా పార్టీ కోసం కష్టప డే ప్రతి ఒక్కరిలో, పార్టీ పట్ల మరింత గౌరవం పెరుగుతుంద ని, రాజకీయ విశ్లేషకులు భావి స్తున్నారు. కష్టపడి ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తుంచుకుంటా మంటూ, అనునిత్యం చెప్పే టిడిపి అధినేత చంద్రబాబు, చీరాలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకై,కీలక పాత్ర పోషించిన సిద్ధి వెంకట బుచ్చేశ్వరరావుకు, ఎటువంటి సముచిత స్థానం ఇ వ్వనున్నారో,గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీ, ఏ నామినేటెడ్ పదవిని, అధినేతకు చెప్పి బుచ్చేశ్వరరా వుకు...,ఇప్పించనున్నారో వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ వైద్య విద్యా కళాశాలలో ప్రయివేటు భాగస్వామ్యం విధానం సరికాదు

**ప్రభుత్వం పిపిపిసి ధనం పై పున: సమీక్షించాలి**

**పేద మధ్య తరగతి ప్రజలకు వైద్యం అందుబాటు లో ఉండాలి**

**:వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డా బత్తుల డిమాండ్**



**సింగరాయకొండ, పెన్ పవర్ ఆగస్టు 13**

రాష్ట్రం లో ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులో కి లేకుండా చేయడం లో భాగంగానే వైద్య కళాశాలల నిర్వహణ లో పి పి విధానం అమలుకు సిద్ధం కావడం సరి కాదని దాన్ని పున: పరిశీలించాలని వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డా బత్తుల అశోక్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం సింగరాయకొండ లోని తన వైద్యశాల లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి చేర్పులు మార్పులు ఉంటే సరి చేసి కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రగతి శీల ఆలోచన లతో వైద్య విద్య ఆరోగ్య అభివృద్ధి కి చర్యలు తీసుకోవాలని కేవలం రాజకీయాల కోసం ఆలోచన చేయడం అభివృద్ధికి గొడ్డలి పెట్టు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న పి పి పి విధాన ఆలోచన ని వెనకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని వీటిని ప్రయివేటు భాగస్వామ్యం లో కి తీసుకు పోతే పేదవర్గాలకు తీవ్ర నష్టం కలుగుతుంది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించడంపై దృష్టి సారించాలి

## - బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**-పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ**

**-ఫ్రెండ్లీ పోలీసింగ్ సమర్థవంతంగా అమలు చేయాలి.**

**-ప్రతిరోజు సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలి**


**-అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలి.**

**-పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి.**



**సంతమాగులూరు, ఆగస్టు 13, పెన్ పవర్**

రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా సిబ్బంది దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని పుట్ట వారి పాలెం సమీపంలో ఉన్న సంతమాగులూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసినారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, క్రైమ్ రికార్డ్ లను తనిఖీ చేసినారు. స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాల గురించి వాటి దర్యాప్తును ఏ విధంగా నిర్వహిస్తున్నారు అనే విషయాలు పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు, శాఖపరంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాల గురించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ఉపయోగం గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించాలన్నారు. సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్ హైవే, నరసరావుపేట - వినుకొండ ప్రధాన రహదారి ఉన్నందున రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే అవకాశం వుంటుంది కనుక, వాటిని నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై దృష్టి సారించాలన్నారు. ఎవరిని కలుస్తున్నారు, వారు ఎటువంటి వ్యక్తులు, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదా వంటి విషయాలను తెలుసుకోవాలన్నారు. ముఖ్యమైన కూడళ్ళు, రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని వాటిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. శాఖ పరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చునన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది వారి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుషార్ డూడి పాటు డిఎస్పి ఇన్స్పెక్టర్ మల్లికార్జున, సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









## ఉపాధి హామీ పథకంలో రూ. 2.17 కోట్లు అవినీతి

***2023-24 ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక***

**ప్రజా వేదికలో ఉపాధి హామీ పనులపై పిడి విచారణ**



**ముండ్లమూరు, పెన్ పవర్ ఆగస్టు 13**

స్థానిక ఉపాధి హామీ కార్యాలయం వద్ద జరిగిన 2023-24 పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం మంగళవారం జరిగింది. గత వారం రోజులుగా మండలంలోని పంచాయతీల్లో 2023-24 సంవత్సరంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై ఆడిట్ నిర్వహించారు. ఆ ఆడిట్ పనులపై మంగళవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో రూ 2,17,33,401.00 లు అక్రమాలు జరిగినట్లు డ్వామా పిడి అర్జున్ రావు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో భారీగా జరిగిన ఉపాధి హామీ పథకంలో అక్రమాలు ముండ్లమూరు పంచాయతీలో రూ 48.56 లక్షలు, పసుపుగల్లు రూ 28.97 లక్షలు, పూరిమెట్ల రూ. 13.34 లక్షలు, నాయుడుపాలెం రూ. 10.80 లక్షలు, కెళ్ళంపల్లి రూ. 15.00 లక్షలు, నూజిల్లపల్లి రూ. 9.00 లక్షలు, పోలవరం రూ. 2.87 లక్షలు, సింగన్నపాలెం రూ. 8.76 లక్షలు, జమ్మలమడక రూ. 4.32 లక్షలు, శంకరాపురం రూ. 9.23 లక్షలు, ఈదర రూ. 11.12 లక్షలు, పులిపాడు రూ. 14.17 లక్షలు, ఉమామహేశ్వరం రూ. 5.83 లక్షలు, పెద్ద ఉల్లగల్లు రూ 75,686.00 లు, తూర్పు కంభంపాడు రూ. 1.32 లక్షలు, మారెళ్ళ రూ. 16.35 లక్షలు, వేముల రూ. 22.97 లక్షలు, భీమవరం రూ. 65,023.00 లు, బొప్పూడివారిపాలెం రూ. 5.00 లక్షలు, వేముల బండ రూ.1002.00 లు అవినీతి జరిగినట్లు పిడి అర్జున్ రావు తెలిపారు.అక్రమాలకు పాల్పడిన ఏపీవో, ఈసీ, టీ సి, ఫీల్డ్ అసిస్టెంట్లు పై కఠిన చర్యలు తీసుకొని వారి నుండి సొమ్మును రికవరీ చేయటం జరుగుతుందని పిడి అర్జున్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఓ ఝాన్సీ రాణి, ఏపీడీలు వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఆర్ జనార్ధన్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎస్ఆర్పి వై వెంకటేశ్వరరావు, ఏపీవోలు కొండయ్య, మురళి, నాగరాజు, ఈసీ ప్రసాదు, టిసి రూతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పెడ్లర్ మస్తాన్ సాయి అరెస్ట్ - లావణ్య, రాజ్ తరుణ్ వ్యవహారంతోనూ లింకులు !



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ గుంటూరు ఆగస్టు 13:** లావణ్య, రాజ్ తరుణ్ వ్యవహారంలో ఎక్కువగా వినిపించిన పేరు మస్తాన్ సాయి. లావణ్యకు మస్తాన్ సాయినే డ్రగ్స్ సరఫరా చేసేవాడని..ఆయనతోనే చాలా కాలం సహజీవనం చేసిందని రాజ్ తరుణ్ ఆరోపించారు. అయితే అప్పట్నుంచి ఈ మస్తాన్ సాయి అనే వ్యక్తి కనిపించకుండా పోయారు. పలు డ్రగ్స్ కేసుల్లో ఈ మస్తాన్ సాయి ఉన్నట్లుగా గుర్తించిన హైదరాబాద్ పోలీసులు పట్టుకునేందుకు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. గుంటూరులోని ఓ దర్గాలో తలదాచుకున్నట్లుగా గుర్తించి..అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ కు తరలించి విచారణ జరుపుతున్నారు. ఈ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మస్తాన్ సాయి అనే వ్యక్తి డ్రగ్స్ బిజినెస్‌ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని గుర్తించారు. హైదారాబాద్ లోని వరలక్ష్మి టిఫిన్స్ ,ఇటీవల డిల్లి నుంచి డ్రగ్స్ తెస్తున్న నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయిని గుర్తించారు. పోలీసులు మస్తాన్ సాయి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అందులో వివరాలను పరిశీలిస్తే.. మైండ్ బ్లాంకయ్యే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మస్తాన్ సాయి ఫోన్ లో చాలా మంది అమ్మాయి ల ప్రైవేటు వీడియోలు ఉన్నట్లు గుర్తించారు. పలువురు అమ్మాయిలు ప్రయివేటు వీడియోలు చిత్రకరించి బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు గుర్తించారు. మస్తాన్ సాయి మొబైల్ లో వీడియోలపై ఆరా తీస్తున్న పోలీసులు .. వారిని ఎలా ట్రాప్ చేశారో తెలుసుకుంటున్నారు. ఏపీ , తెలంగాణా కి చెందిన అమ్మాయిలను టార్గెట్ గా చేసుకొని మస్తాన్ సాయి మోసం చేస్తున్నట్లు గుర్తించారు. సినిమా అవకాశాలు .. ఇతర ప్రలోభాలకు గురి చేసి మస్తాన్ సాయి యువతుల్ని వంచిస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఈ క్రమంలో లావణ్య కూడా మస్తాన్ సాయి ట్రాప్ లో పడినట్లుగా తెలుస్తోంది. మస్తాన్ సాయితో కలిసి డ్రగ్స్ తీసుకోవడం ప్రారంభించిన తర్వాతనే లావణ్య దూరమైందని.. డ్రగ్స్ తీసుకోవద్దని ఎన్ని సార్లు చెప్పినా వినలేదని రాజ్ తరుణ్ మీడియా సమావేశంలో చెప్పారు. లావణ్య కూడా మస్తాన్ సాయితో పరిచయం ఉందని చెప్పింది కానీ.. అంతకు మించి పెద్దగా వివరాలు జోలికి వెళ్లలేదు. డ్రగ్స్ వ్యాపారంపై పంజా విసురుతున్న హైదరాబాద్ పోలీసులు.. మస్తాన్ సాయిని అరెస్టు చేస్తే ప్రధానంగా గుట్టు రట్టవుతుందని క్లారిటీ రావడంతో నిఘా పెట్టారు. తన కోసం పోలీసులు వెదుకుతున్నారని తెలిసిన తర్వాత మస్తాన్ సాయి.. అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే డ్రగ్స్ బిజినెస్ మాత్రం మానలేదు. డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తూ.. గుంటూరు రైల్వే స్టేషన్ లో దొరికినట్లు దొరికి తప్పించుకున్నాడు. కానీ తర్వాత పోలీసుల నిఘాకు దొరికిపోయాడు. విచారణలో సంచలన విషాయలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఆలయంలో నంది విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ రాయదుర్గం ఆగష్టు 13:** రాయదుర్గం మండల పరిధిలోని చదవడం గొల్లల దొడ్డి గ్రామంలోని, లింగాల బండపై వెలసిన పశుపతి నాథ ఆలయంలో సోమావారం అర్ధరాత్రి దుండగులు బీభత్సం సృష్టించారు. గ్యాస్ వెల్డింగ్ కట్టర్ తో ఇనుప డోర్లను కట్ చేసి ఆలయంలోకి చొరబడి నాలుగు దిక్కుల్లో ఉన్న నంది ముఖాలకు నల్ల బట్టను కట్టి పూజలు నిర్వహించి, పడమర ఉన్న నంది ముఖంను ధ్వంసం చేశారు. ఉదయం పూజలు చేయడం కోసం ఆలయానికి విచ్చేసిన పురోహితులు జడప్ప దొంగతనం జరిగిందని గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు అర్బన్ సిఐ శ్రీనివాసులు ఘటనా స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై పూజారితో ఆరా తీశారు. తరువాత క్లూస్ టీమ్ ను రప్పించి విచారణ చేపట్టి దుండగులు త్వరలో పట్టుకుంటామని తెలిపారు. దేశంలో నేపాల్ తర్వాత చెప్పుకోదగ్గ పశు పతినాథ ఆలయంలో ఈ ఘటన జరగడం పట్ల భక్తులు ఆందోళనలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం ప్రతిష్టమైన బద్రత ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావడం కాకుండా చూడాలని కోరారు

## హత్య కేసులో నిందితుల అరెస్టు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ చీరాల, ఆగస్టు 13:** బాపట్ల జిల్లా చీరాల మండలం ఆదినారాయణపురం వద్ద ఈ నెల ఆరోవ తేదిన జరిగిన సయ్యద్ అమీన్ ఆరీఫ్ అనే యువకుడి హత్య కేసును పోలీసులు చేధించారు.ఎనిమిది మంది నిందితులు ఈ నేరానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు.. వీరిలో ప్రధాన నిందితుడు రౌడి షీటర్ సందీప్ తో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకోగా పారారిలో ఉన్న మహేంద్ర, వంశీల అనే మరో ఇద్దరు నిందితులు కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లుగా అడిషనల్ ఎస్పి విఠలేశ్వరరావు మీడియాకు తెలిపారు. స్నేహితుడు మనోజ్ తో కలిసి ఆరీఫ్ చీరాల నుండి ఈపూరుపాలెం వెళ్ళుతుండగా ఆదినారాయణపురం వద్ద అదే మార్గంలో కారులో వెళ్ళుతున్న నిందితులకు సైకిల్ పై వెళ్ళుతున్న ఆరీఫ్ బైక్ పై వెళ్ళుతున్న మనోజ్ లు సైడ్ ఇవ్వలేదనే కారణంతో కారులోని ఎనిమిది మంది నిందితులు మనోజ్ పై దాడి చేసి ఆరీఫ్ పై కోడి కత్తులతో విచక్షణా రహితంగా దాడిచేసి హత్యకు పాల్పడ్డారని..ఈ నేరాన్ని ముద్దాయిలు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. హత్య కేసులో నిందితుల పై గతంలో పలు స్టేషన్ లలో రౌడి షీట్స్ తో పాటు పలు కేసులు ఉన్నట్లు ఏఎస్పి విశ్వేశ్వరరావు తెలిపారు.

## ఏసీబీ వలలో అడిషనల్ కలెక్టర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ రంగారెడ్డి ఆగష్టు 13:** రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డిని ఎసిబి ట్రాప్ చేసి పట్టుకుంది. ధరణిలో ఒక పని చేసేందుకు ఎనిమిది లక్షలు అడిషనల్ కలెక్టర్ డిమాండ్ చేసాడు.

బాధితుడు జక్కిడి ముత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తో జాయింట్ కలెక్టర్ ను ఏసీబీ ట్రాప్ చేసింది. ధరణి వెబ్సైట్లో ప్రొహిబిటెడ్ లిస్ట్ నుండి 14 గుంటల భూమిని తొలగించాలని బాధితుడు కోరాడు. ఈ పని చేసేందుకు ఎనిమిది లక్షలు సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డి డిమాండ్ చేసాడు. బాధితుడి పిర్యాదు మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. బాధితుడు కారులో డబ్బులు ఇస్తున్నప్పుడు ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి చెబితేనే తాను డబ్బులు తీసుకున్నట్లు సీనియర్ అసిస్టెంట్ ఏసీబీకి చెప్పాడు. ఏసీబీ అధికారుల ముందే జాయింట్ కలెక్టర్కు ఫోన్ చేసాడు. పెద్ద అంబర్పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు డబ్బులు తీసుకురావాలని అడిషినల్ కలెక్టర్ ఫోన్లో మాట్లాడాడు. పెద్ద అంబర్పేట్ వద్ద భూపాల్ రెడ్డి కి సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ డబ్బులు ఇస్తుండఏసీబీ గా పట్టుకుంది.

## అన్న క్యాంటీన్ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ పెనమలూరు, ఆగస్టు 13:** ఉయ్యూరులో ఈనెల 15వ తేదీన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా సంబంధిత ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా బోడో ప్రసాద్ మాట్లాడుతూ పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తారీఖున ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు. ముందుగా 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా మొదటి అన్న క్యాంటీన్ ఉయ్యూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదగా ప్రారంభించడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజు, మున్సిపల్ కమిషనర్ వల్లభనేని సత్యనారాయణ కౌన్సిలర్లు పాల్గొన్నారు

## 259 మందితో హైడ్రా టీం ..ఎవరెవరంటే.?

గ్రేటర్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు, విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా( హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్) HYDRA కు అవసరమైన ఆఫీసర్లు, సిబ్బందిని కేటాయించింది ప్రభుత్వం.259 మంది ఆఫీసర్లు,సిబ్బందిని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

ఒక్క ఐపీఎస్, ముగ్గురు గ్రూప్ 1 స్థాయి ఎస్పీలు,5 మంది డిప్యూటీ స్థాయి సూపరింటెండెంట్లు, 21 మంది ఇన్స్పెక్టర్లు,33 మంది సబ్ ఇన్ స్పెక్టర్లు,5 మంది రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు,12 మంది రిజర్వ్ ఎస్ఐలు, 101 మంది కానిస్టేబుల్స్,72 మంది హొంగార్డ్స్,6 మంది అనలిటికల్ ఆఫీసర్లను కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. 3500 మంది అవసరమని హైడ్రా కమిషనర్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైడ్రాకు ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి, కమిషనర్ గా రంగనాథ్ ఉన్నారు.

**త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్: రంగనాథ్**



2,500 చదరపు కిలో మీటర్ల పరిధి ఉన్న హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ ?స్టేషన్ ఏర్పాటవుతుందని రంగనాథ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.. ఈ పోలీస్ ?స్టేషన్ ద్వారానే ఎస్?వోటీ ఏర్పాటు చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెడ్తామన్నారు. హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫుల్ సపోర్టు ఉందని చెప్పారు. పార్క్? స్థలాలను కాపాడే కాలనీ సంఘాలకు మద్దతిస్తామన్నారు. హైడ్రాకు మొత్తం 3,500 మంది సిబ్బంది అవసరమని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. హైడ్రా కింద అసెట్? ప్రొటెక్షన్?తోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కూడా కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో 72 టీమ్స్?ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.

## పలావు లేదు, బిర్యానీ లేదు... చంద్రబాబు మోసం ప్రజలకు అర్థమవుతోంది

- మొదటి పేజి తరువాయి

పస్తులు తప్పడంలేదు... చంద్రబాబు చేస్తున్న మోసం ఏంటో ప్రజలకు బాగా అర్థమవుతోంది అని జగన్ వ్యాఖ్యానించారు. జగన్ ఇవాళ తాడేపల్లిలో అనకాపల్లి, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పైవ్యాఖ్యలు చేశారు. జగన్ అధికారంలో ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇవాళ ఇంటికి వచ్చి పథకాలు అందించే పరిస్థితి లేదు. మళ్లీ జన్మభూమి కమిటీలు, టీడీపీ నేతల చుట్టూ తిరగాలి. రైతు భరోసా అందడంలేదు, అమ్మ ఒడి లేదు... విద్యా దీవెన, వసతి దీవెన, సున్నా వడ్డీ, వాహనమిత్ర, ఫీజు రీయింబర్స్ మెంట్, మత్స్యకార భరోసా, ఉచిత పంటల బీమా ప్రీమియం... ఇవేవీ అందడంలేదు. చంద్రబాబు చేస్తున్న మోసాలను గమనిస్తున్న ప్రజల్లో ఆగ్రహం రగులుకుంటోంది. మనం మంచి పనులే చేశాం. ఈసారి ఎన్నికల్లో మనలను గెలిపించేది ఆ మంచి పనులే. కష్టాలు ఎప్పుడూ ఉండవు. గతంలో నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. చీకటి తర్వాత వెలుగు ఎలా ఉంటుందో... కష్టాల తర్వాత విజయం కూడా అలాగే వస్తుంది. ఆ విధంగానే, ఈ ఐదేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే" అంటూ జగన్ పేర్కొన్నారు.

## రాజ్యసభలో బీజేపీకి మెజార్టీ....

- మొదటి పేజి తరువాయి

ఎగువసభలో ప్రస్తుతం ఉన్న 229 స్థానాలలో బిజెపికి 87 మాత్రమే ఉన్నాయి. ఎన్‌డిఎలోని ఇతర పార్టీలతో కలిసి ఆ బలం 105కు చేరింది. ఆరుగురు నామినేటెడ్ సభ్యులు ఎలాగూ అధికార పక్షానికే ఓటు వేస్తారు కనుక ప్రభుత్వ పక్షాన 111 మంది సభ్యులు ఉన్నట్లు. సెప్టెంబరులో రాజ్యసభలోని 12 స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. వాటిలో పదకొండు స్థానాలు బీజేపీ ఖాతాలోనే పడనున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లు సహా పలు కీలక బిల్లులు ఆమోదం పొందాలంటే రాజ్యసభలో మెజారిటీ సాధించడం బిజెపికి తప్పనిసరి. కాంగ్రెస్‌కు 26 మంది సభ్యులు ఉండగా మిత్రపక్షాల బలం 58. అంటే ఇండియా కూటమి మొత్తం బలం 84. వైసిపికి చెందిన 11 మంది, బిజెడికి చెందిన 8 మంది ఉన్నారు. తాము వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తామని ఆ పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి. తొమ్మిది రాష్ట్రాల నుండి 12 స్థానాలకు వచ్చే నెల 3వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. జమ్మూకాశ్మీర్ నుండి నలుగురు ఎగువసభకు ఎన్నిక కావాల్సి ఉంది. అక్కడ శాసనసభ లేకపోవడంతో ఎన్నికలు జరగవు. దీంతో రాజ్యసభ సభ్యుల సంఖ్య 241కి తగ్గుతుంది. రాజ్యసభలో మొత్తం 245 స్థానాలు ఉన్నాయి. ఇందులో జమ్మూకశ్మీర్ కి సంబంధించి అసెంబ్లీలు లేకపోవడంతో నాలుగు సీట్లు ఖాళీగా ఉన్నాయి . ప్రస్తుతం పన్నెండు స్థానాలకు ఉపఎన్నికలు జరుగుతున్నాయి. ఈ పన్నెండు కాకుండా 229 మందిలో ఎన్డీఏ పార్టీలకు 105 మంది సభ్యులు ఉన్నారు. మరో ఆరుగురు నామినేటెడ్ సభ్యులు కూడా బీజేపీకే మద్దతిస్తారు. అంటే 111 మంది. ఉపఎన్నికలు జరుగుతున్న 12 రాజ్యసభ స్థానాల్లో 11 బీజేపీ , మిత్రపక్షాల ఖాతాల్లో ఏకగ్రీవంగా పడనున్నాయి అంటే 122 మంది సభ్యుల బలం ఉన్నట్లే. ప్రస్తుతం 241 సీట్ల రాజ్యసభలో 122 మంది సభ్యులు అంటే.. సాధారణ మెజార్టీ వచ్చినట్లే. వైసీపీ, బీజేడీ మద్దతు బీజేపీకి అక్కర్లేదు. పదకొండు మంది రాజ్యసభ సభ సభ్యులు ఉన్న వైసీపీ.. తమ అవసరం బీజేపీకి ఉందని ఆ పార్టీ నేతలు సందర్భం వచ్చినప్పుడల్లా చెబుతున్నారు. సెప్టెంబర్‌లో ఉపఎన్నికలు పూర్తయిన తర్వాత ఎన్డీఏ కూటమికి ఇక ఎవరి అవసరం ఉండకపోవచ్చు. అందుకే.. వక్ఫ్ బిల్లును అప్పటికే సభలోకి వచ్చేలా జేపీసీకి పంపించారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## దువ్వాడ ఫ్యామిలీలో రచ్చకు ఫుల్ స్టాప్ పడుతుందా?

- మొదటి పేజి తరువాయి

చర్చించారు ఇరువర్గాలు. పిల్లలను దృష్టిలో పెట్టుకొని విడాకులు వద్దని నచ్చచెప్పారు వాణి కుటుంబసభ్యులు. తాము జరిపిన చర్చలు సఫలం అవుతాయని.. ఈరోజుతో ఈవివాదానికి ఫుల్ స్టాప్ పడుతుందని వాణి బంధువులు భావిస్తున్నారు. చర్చలు విషయం పక్కన పెడితే.. ఇంత జరిగాక తన అన్న విడాకులకే సిద్ధమయ్యారని చెబుతున్నారు దువ్వాడ శ్రీనివాస్ సోదరుడు శ్రీధర్. మరోసారి అన్న దువ్వాడ శ్రీనివాస్‌తో మాట్లాడాక ఫైనల్ నిర్ణయం చెబుతామన్నారు శ్రీధర్.దువ్వాడ, వాణి విషయం ఇలా ఉంటే.. యాక్సిండెట్ తర్వాత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాధురి మాత్రం ఎమోషనల్‌గా మాట్లాడారు. హాస్పిటల్ నుంచి వీడియో విడుదల చేశారు మాధురి. మనుషుల్లో మానవత్వం ఉందనుకున్నా.. కానీ మోసం ఉంటుందని తెలుసుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు మాధురి.అయితే ఫైనల్‌గా వాణి, దువ్వాడ శ్రీను మధ్య ఎపిసోడ్ చర్చల్లో ఆర్థిక పరమైన సమస్యలే చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. వాణి పెట్టిన 5 డిమాండ్స్ పై దువ్వాడ శ్రీను ఏవిధంగా స్పందిస్తారు? ఆయన సోదరుడు ఒప్పిస్తాడా? అని దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ గొడవకు వాణి డిమాండ్స్ తో ఫుల్ స్టాప్ పడుతుందా? లేక దువ్వాడ ఏమైనా డిమాండ్స్ పెడతాడా? అనే ఉత్కంఠ రేపుతోంది.

## జూనియర్ డాక్టర్ల విధుల బహిష్కరణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కాకినాడ, ఆగస్టు 13:** పశ్చిమ బెంగాల్ కలకత్తాలో ఓ మహిళా డాక్టర్ పై కొందరు అత్యాచారం చేసి ఆపై హత్య చేశారు. ఈ సంఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రాత్రి కాకినాడ ప్రభుత్వాసుపత్రి కి చెందిన జూనియర్ డాక్టర్లు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నిరసన కార్యక్రమం చేపట్టారు. వాయిస్: దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేసే వైద్యులకు రక్షణ కల్పించాలని, ఆసుపత్రిలో ప్రత్యేకంగా వైద్యులకు రూములు కేటాయించడంతోపాటు అక్కడ సెక్యూరిటీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్లపై జరుగుతున్న దాడులు నివారించేందుకు కేంద్ర స్థాయి లో ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు .ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కిరణ్, రంగరాయ వైద్య కళాశాల న్యూరో సర్జరీ విభాగ్యపతి డాక్టర్ విజయ శేఖర్, పి జి రెండో సంవత్సరం వైద్యులు డాక్టర్ అమృతవల్లి, జూనియర్ డాక్టర్ల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు.

# సిరీస్ గెలిచేది మేమే.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీపై మాజీ దిగ్గజం జోస్యం



ఆస్ట్రేలియా- భారత్ జట్ల మధ్య జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి క్రేజ్ నెక్స్ట్ లెవల్లో ఉండడం గ్యారంటీ. టెస్ట్ క్రికెట్ లో అసలైన మజాను చూపిస్తాయి. అగ్ర జట్లు.. స్టార్ ఆటగాళ్లు.. స్టేడియం నిండా ప్రేక్షకులు.. వెరసి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆసక్తికరంగా మారుస్తాయి. మరోసారి ఈ మెగా సిరీస్ అభిమానులకు కిక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. రోహిత్ శర్మ కెప్టెన్ గా భారత్ ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. నవంబర్ 22 నుంచి జనవరి 3 వరకు ఈ సిరీస్ జరుగుతుంది. ఈ టెస్ట్ సిరీస్ పై ఆసీస్ దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ జోస్యం చెప్పాడు. ఈ సారి 3-1 తేడాతో టీమిండియాపై ఆస్ట్రేలియా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. ఇది ఒక పోటీ సిరీస్ అవుతుందని.. చివరిసారిగా ఆస్ట్రేలియాలో జరిగిన రెండు సిరీస్ లను భారత్ గెలుచుకుందనే విషయం ఆసీస్ కు తెలుసని చెప్పుకొచ్చాడు. ఐదు టెస్టులు జరగడం చాలా ఉత్తేజకరంగా ఉందని.. చాలా మ్యాచ్ లు డ్రా అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని పాంటింగ్ తెలిపాడు.

1991%-%92 తర్వాత ఇరుజట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్‌గా నిర్వహించడం ఇదే తొలిసారి. గతంలో ఎక్కువగా నాలుగు టెస్టుల సిరీస్‌గానే నిర్వహించేవారు. సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ నవంబర్ 22న పెర్త్ లో జరుగుతుంది. డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్ వేదికగా రెండో టెస్టు డే నైట్ జరుగుతుంది. డిసెంబర్ 14 నుంచి 18 వరకు గబ్బాలో మూడో టెస్ట్.. డిసెంబర్ 26 నుంచి 30 వరకు ఎప్పటిలాగే నాలుగో టెస్ట్ బాక్సింగ్ డే రోజున ప్రారంభమవుతుంది. మెల్బోర్న్ లో ఈ టెస్ట్ జరుగుతుంది. చివరిదైన ఐదో టెస్ట్ జనవరి 3 నుంచి 7 వరకు సిడ్నీ వేదికగా జరుగుతుంది.

ఆస్ట్రేలియా గడ్డపై చివరగా జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత జట్టు గెలుచుకుంది. విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత్ 72 ఏళ్లలో తొలిసారి 2-1 తేడాతో ఆసీస్ గడ్డపై సిరీస్ గెలిస్తే.. 2020-21లో తాత్కాలిక కెప్టెన్ అజింక్య రహానే సారథ్యంలో 2-1 తేడాతో సిరీస్ గెలుచుకుంది. చివరిసారిగా 2023 లో నాలుగు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ను భారత్ 2-1 తేడాతో గెలుచుకోవడం విశేషం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2025 సైకిల్ లో భాగంగా ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారనుంది.

# : ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్.. శ్రీలంక బ్యాటింగ్ కోచ్‌గా మాజీ ఇంగ్లీష్ బ్యాటర్





ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా శ్రీలంక మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను ఆడనుంది. ఈ సిరీస్ కు ముందు శ్రీలంక క్రికెట్ మాజీ ఇంగ్లిష్ బ్యాటర్ ఇయాన్ బెల్‌ను బ్యాటింగ్ కోచ్‌గా నియమించినట్లు మంగళవారం (ఆగస్ట్ 13) ప్రకటించింది. బెల్ ఆగస్ట్ 16న జట్టుతో కలిసి పనిచేయడం ప్రారంభిస్తాడని సిరీస్ ముగిసే వరకు ట్రావెలింగ్ స్క్వాడ్‌తో ఉంటాడని లంక క్రికెట్ బోర్డు తెలిపింది. ఇంగ్లాండ్ లో సిరీస్ ఆడుతూ మాజీ ఇంగ్లాండ్ బ్యాటర్ ను కోచ్ గా నియమించడం లంక జట్టుకు కలిసి రానుంది. శ్రీలంక క్రికెట్ CEO యాష్లే డిసిల్వా మాట్లాడుతూ.. ఇంగ్లాండ్ లోని పరిస్థితులపై అవగాహన ఉన్న బెల్ ను కోచ్ గా నియమించడం ఆటగాళ్లకు ఉపయోగపడుతుంది. ఇయాన్‌కు ఇంగ్లండ్‌లో ఆడిన అనుభవం ఉంది. అతని సూచనలు ఈ కీలక పర్యటనలో మా జట్టుకు సహాయపడుతుంది". అని డిసిల్వా అన్నాడు. ఇంగ్లాండ్ తరఫున 118 టెస్టులు ఆడిన బెల్.. 42.69 సగటుతో 7,727 పరుగులు చేశాడు. ఇందులో 22 సెంచరీలు ఉన్నాయి. తొలి టెస్టు ఆగస్టు 21న ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో ప్రారంభం కానుంది. భారత్‌పై 27 ఏళ్ల తర్వాత 2-0 తేడాతో వన్డే సిరీస్‌ను గెలుచుకున్న శ్రీలంక ఫుల్ జోష్ లో ఉంది. ఈ సిరీస్ కు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ దూరమవ్వడం ఇంగ్లీష్ జట్టుకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ లో భాగంగా ఇరు జట్లకు ఈ సిరీస్ కీలకం కానుంది.

# పాకిస్థాన్ ఒలింపిక్ విజేతకు ఉగ్రవాదుల సన్మానం





ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్ 2024లో పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ గోల్డ్ మెడల్ గెలుచుకున్న విషయం తెలిసిందే. భారత బల్లెం వీరుడు నీరజ్ చోప్రాసహా మరో ఐదుగురితో పోటీపడిన అర్షద్ అగ్రస్థానంలో నిలిచి పసిడిని సొంతం చేసుకున్నాడు. దాంతో, అతనిపై ప్రశంసలు వెల్లువెత్తాయి. కొందరు భారతీయులూ మన ఏషియన్ ప్రాంతానికీ ఓ స్వర్ణం వచ్చింది కదా..! అని అతడిని పొగిడారు. తాజాగా, అతనికి ఐక్యరాజ్యసమితి నిషేధిత ఉగ్రవాదులతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు బహిర్గతమైంది.

**ఉగ్రవాదితో సంభాషణ**

పాకిస్తానీ ఫీల్డ్ అథ్లెట్ అర్షద్ నదీమ్‌కు నిషేధిత ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు తెలిపేలా ఓ వీడియో బయటకొచ్చింది. ఆ వీడియోలో అతను తీవ్రవాద సంస్థ లష్కరే తోయిబా నాయకుడు హారిస్ ధార్‌తో సంభాషిస్తున్నాడు. నదీమ్ యొక్క ఒలింపిక్ అచీవ్‌మెంట్‌ను ధార్ ప్రశంసించడం కనిపిస్తోంది. లష్కరే తోయిబాను ఐక్యరాజ్యసమితి తీవ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ హారిస్ ధార్ LeT ఉగ్రవాది, ముంబై పేలుళ్ల సూత్రధారి హాఫీజ్ సయీద్ స్థాపించిన మిల్లీ ముస్లిం లీగ్ రాజకీయ పార్టీకి జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్నాడు. పాక్ అథ్లెట్ పారిస్ నుండి తిరిగి వచ్చిన తర్వాత ఈ కలయిక జరిగినట్లు తెలుస్తోంది. ఈ వీడియోపై అంతర్జాతీయ మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి. కాగా, ఇప్పటివరకూ ఈ వీడియోపై నదీమ్ నోరు మెదపకపోవటం గమనార్హం.

# సినీఇండస్ట్రీలో పలుకుబడి కోసమే పెళ్లిళ్లు: నోరా ఫతేహి

బాహుబలి %--%మనోహరి.. - నోరా ఫతేహి సెలబ్రిటీ ప్రపంచంలో కృత్రిమ పెళ్లిళ్ల గురించి సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇండస్ట్రీలో పలుకుబడి కోసం పేరును ఉపయోగించుకోవడం కోసం సెలబ్రిటీ జంటలు పెళ్లి చేసుకుంటారని నోరా ఫతేహి వ్యాఖ్యానించింది. మనసుతో కాకుండా వృత్తిగత ఎదుగుదల కోసం పెళ్లి చేసుకోవడం సరి కాదని సూచించింది. తాజా ఇంటర్వ్యూలో నోరా ఫతేహి.. కీర్తి, అధికారం లేదా డబ్బు కోసం ఇతరులను ఉపయోగించుకునే క్లౌట్ ప్రిడేటర్స్ గురించి మాట్లాడారు. రణవీర్ అల్లాబాడియాతో పాడ్ కాస్ట్ లో నోరా ప్రేమలో ఉన్నట్లు నటించే ప్రముఖ జంటల గురించి వెల్లడించాడు. వారిలో చాలా మంది పాపులారిటీ కోసమే కలిసి ఉన్నారని అన్నారు. ఈ ప్రముఖులు %--%కాలిక్యులేటివ్%--% అని విమర్శించింది. ఇక్కడ జంటలు వారి వృత్తిని, వ్యక్తిగత జీవితాన్ని మిళితం చేస్తారు. అందువల్ల డిప్రెషన్ మరియు ఆత్మహత్య వంటివి అనుభూతి చెందుతారు అని సంచలన వ్యాఖ్యలు చేసింది.

నోరా ఫతేహి సెలబ్రిటీ జంటలపై ఒక రేంజులో విరుచుకుపడింది. క్లౌట్ ప్రెడేటర్స్ మిమ్మల్ని మీ కీర్తిని



ఉపయోగించాలనుకుంటారు. నిజానికి అలాంటి వారు నాతో ఉండలేరు... అందుకే నేను అబ్బాయిలతో డేటింగ్‌లో తిరగడం మీరు చూడరు.. సినీపరిశ్రమలో పలుకుబడి కోసం పెళ్లి చేసుకుంటారు. ప్రజలు ఈ భార్యలను లేదా భర్తలను నెట్‌వర్కింగ్ కోసం సర్కిల్‌ల కోసం, డబ్బు కోసం, ఔచిత్యం కోసం కూడా ఉపయోగించుకుంటారు. నేను ఆ వ్యక్తిని పెళ్లి చేసుకోవాలి కాబట్టి నేను మూడేళ్లపాటు సంబంధితంగా ఉండగలను! అని వారు అనుకుంటారు. ఎందుకంటే ఆమెకు కొన్ని సినిమాలు విడుదలయ్యాయి.. అవి బాక్సాఫీస్ వద్ద బాగా రాణిస్తున్నాయి.. కాబట్టి నేను ఆ వేవ్‌పై అడుగు వేసాను! అని నోరా వ్యాఖ్యానించింది.

**కీర్తి అధికారం కోసమే ఇదంతా..**

ఇదంతా డబ్బు కీర్తి కోసం మాత్రమే. ఈ అబ్బాయిలు - అమ్మాయిలు డబ్బు, కీర్తి, అధికారం కోసం వారి మొత్తం జీవితాన్ని నాశనం చేసుకుంటారు. ప్రేమించని వ్యక్తిని పెళ్లి చేసుకుని, కొన్నాళ్లు వారితో కలిసి జీవించడం కంటే దారుణం ఏమీ లేదు... మన ఇండస్ట్రీలో చాలా మంది ఇక్కడ ఆ పనికిమాలిన పని చేస్తున్నారు. వారు సరైన శిబిరం లేదా సర్కిల్‌లలో ఉండాలని కోరుకుంటున్నందున... వారు సంబంధితంగా అనుబంధం కలిగి ఉండాలని కోరుకుంటారు. ఎందుకంటే వారి కెరీర్ ఎక్కడికి వెళుతుందో వారికి తెలియదు. కాబట్టి వారికి కొంత బ్యాకప్ ప్లాన్ కావాలి. ప్లాన్ %బా%, ప్లాన్ %దీ%, ప్లాన్ %జ%... పని పని.. ఇంటి జీవితం ... వ్యక్తిగత జీవితం మరేదైనా మీ వ్యక్తిగత జీవితాన్ని, మానసిక ఆరోగ్యాన్ని - ఆనందాన్ని త్యాగం చేయడం నాకు అర్థం కాలేదు. మీరు రెండింటినీ కలపలేరు.. ఎందుకంటే మీరు ఎప్పటికీ సంతోషంగా ఉండలేరు. ఆపై మీరు నిరాశకు గురై ఆత్మహత్య చేసుకునేప్పుడు మీరు ఇదంతా తెలుసుకుని ఆశ్చర్యపోతారు... అని జీవిత సత్యాలపై ఘాటైన వ్యాఖ్యలు చేసింది.

**నలుపు రంగులో అమృతా ఖాన్విల్కర్ అద్భుతమైన షాట్స్**



**రెజీనా కసాండ్రా యొక్క అద్భుతమైన స్నాప్‌లు మరియు మ్యాక్సీ మ్యాజిక్!**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com